
నవరస భరితమైన
ఉత్తమ కుటుంబ చిత్రం!
పద్మశ్రీ ప్రొడక్షన్స్
అల్లుడే మేనల్లుడు
దర్శకత్వం పి. పుల్లయ్య బి.ఏ.
నిర్మాత వి. వెంకటేశ్వర్లు బి.ఏ.
కథ-మాటలు భమిడిపాటి రాధాకృష్ణ
సంగీతం శంకర్
కళ ఎస్.కృష్ణారావు
NVKR
శ్రీ ఫిలింస్
విడుదల
మైసూర్. శారదా. మూవీస్

K 1

కాగడా

సంతోషవార్త

అనేకమంది ఏజంట్ల కోరికను అనుసరించి ప్రతినెలా 25 వ తేదీకి కాగడాను యిదే మాదిరిగా యిన్ని పేజీలతో రంగుల ముఖచిత్రంతో వెలువర్చాలని నిర్ణయించాము. ప్రతి సంచికా యిదే విధంగా యింతకంటె కలర్‌ఫుల్‌గా వెలువర్చడానికి ప్రయత్న లోపం ఏమీ చెయ్యము. ప్రతినెలా 25 వ తేధీకి మార్కెట్‌లోవుండే యీ సంచిక వెల 1 రూపాయి.

ఇదిగాక ప్రతినెలా 10 వ తేదీకి ఎప్పటి మాదిరిగా కాగడా 16 పేజీలతో (40 పైసలు) వెలువడుతుంది. ఇలా నెలకు రెండు సంచికలు వెలువడ్డంలో పాఠకులకు తృప్తి, వీలైనంత ఎక్కువ న్యూస్ కవరు చెయ్యడం జరుగుతుంది. ఏజంట్లు గమనించి 10 వ తేదీ 16 పేజీల సంచికకూ, 25 వ తేదీ ప్రత్యేక (సప్లిమెంట్) సంచికకూ కలిపి ఒకేసారిగా-అంటే ప్రతినెలా 5 వ తేదీలోగా ఆర్డర్లతో పైకం పంపాలి. వి. పి. పద్ధతిలేదు.

కొన్నిచోట్ల ఏజంట్లు పైకం పంపడంలో చాలా అశ్రద్ధ చూపిస్తున్నారు. ఉదాహరణకు యీ ప్రత్యేక సంచిక 25 వ తేదీకి వెలువడుతుందనీ వెంటనే పైకం పంపవలసిందనీ మేము కోరితే 25 వ తేదీవరకూ పైకం అందుతూనే వుంది. ఇది ఆరోగ్యకరమైన పద్ధతికాదు. అన్ని వూళ్ళనుంచీ కొత్తవారు కూడా ఏజన్సీకి దరఖాస్తుచేసి డబ్బు పంపవచ్చును. అశ్రద్ధ చూపించే ఏజంట్లను మార్చి ఆ ప్రాంతాలలో యీ కొత్తవార్ని ఏజంట్లుగా నిర్ణయించగలము. నెలకు కావలసిన రెండు సంచికలకు 5 వ తేదీలోగా పైకం పంపక యిబ్బంది పెట్టే ఏజంట్లు మరీ మరీ గమనించగలరు. కాగడా "పెట్టుబడిదార్ల" పత్రికకాదు. దీన్ని నిలుపుకోవలసిందీ పెంచుకోవలసిందీ సహకరించవలసిందీ పాఠకులూ ఏజంట్లూ మాత్రమే!

మరోసారి మనవి చేస్తున్నాం—కాగడా ప్రతినెలా 10 వ తేదీకి 16 పేజీల పత్రికగానూ (40 పైసలు) 25 వ తేదీకీ యీ ప్రత్యేక సంచిక రూపంలోనూ (1 రూపాయి) వెలువడుతుంది. ప్రతి నెలా 5 వ తేదీకే ఏజంట్ల పైకం పూర్తిగా చేరాలి.

—కాగడా శర్మ.

కాగడా, 13 శివాజీస్ట్రీట్, మద్రాసు-17.

ఎడిటోరియల్

డియఃర్ రీడర్,

శుభాకాంక్షలు. మీ అభిమానం ఒక్కటే ప్రాపుగా పదిహేనేళ్ళుగా అవిచ్ఛిన్నంగా నడుస్తోంది కాగడా. అప్పుడప్పుడు మాకు ధక్కా మొక్కీలూ, మీకు ఆలస్యాలూ తప్పడం లేదు. అయినా సకాలానికి ప్రతి సంచికా మీకు అందివ్వడానికి మా ప్రయత్నలోపం ఏ మాత్రం ఏనాడూ లేదు అని త్రికరణ శుద్ధిగా చెప్పగలం. యీ ప్రత్యేక సంచిక ఒకటి రెండు రోజులు అనుకున్న దానికంటె ముందే మీకు అందజేస్తున్నాం. ఇలాగే ప్రతి సంచికా సకాలానికి మీకు చేరుతుంది. వివరాలకు ప్రక్క పేజీ గమనించి—ఆశీర్వదించగలరు.

ఈ సంచిక చూస్తే ఖర్చుకు లోపం చెయ్యక ఎంత "కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్" చూపించామో, మీరే నిర్ణయించగలరు. నిజానికి యిందులో లాభం కంటె నష్టమే ఎక్కువ. అయినా ఉన్నంతలో మీ సంతృప్తే ధ్యేయంగా ప్రతి నెలా యిలాగే ఒక సంచికను అందించబోతున్నాము. 16 పేజీల సంచిక మామూలుగా వస్తుంది 10-వ తేదీకి.

మరోసారి మా శుభాభినందనలు స్వీకరిస్తూ మీ అభిప్రాయాల్ని తెలుపగలరు.

సెలవు.

—కాగడా శర్మ.

ముఖచిత్రం :

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్‌వారి "రౌడీ రాణి" విజయలలిత

(కార్టూన్స్: ఫిల్మిండియా మదరిండియాల, శ్రీ బాబూరావు పటేల్‌కు సౌజన్యంతో)

రివ్యూ

విజయ లలిత అనన్య ప్రతిభకు ఒక చిత్రం-"రౌడీ రాణి"

తన తల్లినీ తండ్రినీ సోదరుణ్ణీ అక్కనూ హత్యచేసిన నలుగురు కిరాతకులమీద ఒక పసికూన కక్షబూని పెరిగి పెద్దదై ఆయుధ చాతుర్యాన్ని సాధించి వాళ్ళని హతమార్చి కక్షతీర్చుకున్న ఒక సాహస యువతి కథాకథనం యీ రౌడీ రాణి చిత్రం.

తక్కువ వ్యయంతో రసపుష్టిగల సాహసిక చిత్రాలు తియ్యాలన్న కాంక్షగల నిర్మాతల కృషి ఆద్యంతం అభినందనీయం. క్రైమ్ చిత్రాలూ సెక్సు చిత్రాలూ నేటి దేశప్రయోజనాలకు ఎంతవరకూ అనర్థమన్న మీమాంస అటుంచితే యీ చిత్రనిర్మాతలు కథ చెప్పడంలో రేకెత్తించిన ఉత్సుకత మాత్రం వర్ణనీయం. యీ చిత్రం చూస్తే యిటువంటి నిర్మాతలకు దండిగా డబ్బుండి వుంటే నిజంగా రాణీ రుద్రమ-ఝాన్సీరాణివంటి చారిత్ర్యకాలను ఎంత గొప్పగా తియ్యగలరు అనిపించడం ఆశించడం సహజం. యీ క్రైమ్ చిత్రంలో కుమారి విజయలలితపాత్ర- ఆ పాత్రను ఆమె నిర్వహించిన సాహసిక విధానం చూస్తే రాణీ రుద్రమ ఝాన్సీరాణివంటి చిత్రాలను తియ్యాలని ఏ నిర్మాతలకైనా కోరిక బయలుదేరితే అభినందనీయం. అంతగా మనల్ని మరపించి మురిపించి రౌద్ర-భయానక రసాల్ని సెలయేరులా పొంగించి విభ్రాంతి కలిగించిందా కుమారి! నిర్మాతలా ఏపరేజి నిర్మాతలు. దర్శకుడా యిప్పుడిప్పుడు పైకి వస్తున్న దర్శకుడు. ప్రధాన పాత్రధారిణా నిన్న మొన్నటి పసికూన. ఏమి సాధించారు—ఎంత సాధించారు అన్నది పరిశీలిస్తే పరిశ్రమలలోని పెద్ద పెద్దలు తలలు దించుకోక తప్పదు. కాగడా శర్మ పని గట్టుకుని ఒక సెక్సు చిత్రాన్ని ఒక క్రైమ్ చిత్రాన్ని అభినందించడం సహించలేని సంస్కారులెవరైనా వుంటే వాళ్ళకి ఒకటే సమాధానం. మంచి మంచి చారిత్ర్యకాలు నిర్మించగల దక్షతకల నిర్మాతలకు యీ చిత్రంలో కథా వస్తువు కాక—పాత్ర పోషణ ఒక ఛాలంజీ అని చెప్పక తప్పదు. సొహరాబ్ మోడీ ఝాన్సీరాణి చిత్రంలో కథానాయకి మెహతాబ్ చేత సాధించలేని రసపుష్టిని యీ చిత్రంలో నిర్మాతలు విజయలలితతో సాధించారు. ఇదే చిత్రం అట్టి చారిత్ర్యకం అయివుంటే విజయలలిత ప్రేక్షకుల దృష్టిలో యింకా ఎంతటిపేరు తెచ్చుకోగలిగి వుండేదో అన్న ఆశ్చర్యం కలుగుతుంది. డ్యూప్స్ లేకుండా ఆమె చేసిన ఫైటింగులూ గుఱ్ఱపుస్వారీలూ సమయస్ఫూర్తితో రంగరింపుకుంటూ ప్రదర్శించిన నటవైభవం శతథా ప్రశంసనీయాలు. చిచ్చర పిడుగులా విరుచుకుపడే ఆ హుషారూ క్లిష్ట పరిస్థితుల్లో విడిచిన ఆ నిట్టూర్పులూ ప్రేక్షకుల్ని హాంట్ చేస్తాయి అనక తప్పదు. రస పుష్టికి రావలసిన గుఱ్ఱపు స్వారీలకు చౌకబారు గాడిదల్నీ-పిస్తోలు చప్పుళ్ళకు నాటురకపు చాటల్నీ వాడని నిర్మాతలూ దర్శకులూ అభినందనీయులు. క్రైమ్ చిత్రమే అయినా-అవి దేశానికి మంచి తేవని కీర్తిశేషులు పండిత నెహ్రూగారే వుద్ఘాటించినా-యీ చిత్రానికి 'ఎ' సర్టిఫికేట్టు మాత్రమే యివ్వబడినా ఝాన్సీరాణిలాటి ఉత్తమ సందేశాత్మక గాథల్ని నిర్మించగలమా అన్నదృష్టిని మనస్సులో పెట్టుకుని ప్రతివారూ ఒకసారి యీ చిత్రాన్ని చూడవచ్చును. చూడాలి.

హరనాథ్ భవిష్యత్తుకు మరొక గట్టిమెట్టు "శ్రీదేవి"

ఈ సంవత్సరములో వస్తున్న మంచి డైరెక్ట్ టేక్ చిత్రాలన్నీ చిన్న నటీ నటులతోనే (వయసులో కాదు) రావడం ఒక విశేషమనవచ్చు. పచ్చని సంసారం, తల్లి తండ్రులు లాంటి చిత్రాలు అందుకు సోదాహరణలు. కథలో చక్కని సెంటిమెంటూ, నవ్యతావున్నాయి. రాబోయే సన్నివేశాలపై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ కలిగింప జేస్తుంది.

కథలో కొత్తదనం

ప్రేమించడం, దాంపత్య జీవితాన్ని గడపడం ఆ తరువాత హీరో విదేశయాత్ర వెళ్ళడం వరకూ పాత చిత్రం

లాగనే అనిపించినా ఆ తరువాత హీరోయిన్ తను గర్భవతి నన్న విషయం గ్రహించడం. ఆ విషయాన్ని హీరోకి వ్రాయడం ఆ ఉత్తరము అతని కందకపోవడం ఈమెకు మరో ప్రదేశంలో ప్రసవం కావడం, ఆమె భవిష్యత్ దృష్ట్యా ఆ పాపను ఆమె అమ్మమ్మా మరో అవధానిగారూ కలిసి దేవాలయమంటపములో విడచి రావడం ఆ పాప చనిపోయి నట్టు చెప్పడం తరువాత హీరో వస్తున్నట్టు టెలిగ్రామ్ రావడం ఈమె వ్రాసిన ఉత్తరాలు తమ పాత యింటికి తిరిగి రావడం గర్భంధరించిన విషయాన్ని హీరోకి చెప్ప వద్దని ఆమె అమ్మమ్మా అవధాన్లు కట్టడి చేయడం, హీరో తిరిగివచ్చిన తరువాత దాంపత్య జీవితాన్ని అందరి ఆమో దంతో ప్రారంభించడం, ముగ్గురు కొడుకుల్ని బడయడం, పరిస్థితుల ప్రభావం వల్ల యీమె మొదటి కూతురు వీరింటికి పని మనిషిగారావడం ఆమె అమ్మమ్మ బిడ్డ చనిపోలేదని, తామే దేవాలయ ప్రాంగణంలో విడిచిపెట్టామని చెప్పడం, ఆ తరువాత యీ పనిపిల్ల తన కూతురని తెలుసుకున్న తర వాత చిత్రం చివరి వరకూ చక్కని మెలో డ్రామా కలిగి వుంది. ద్వితీయార్థం ప్రేక్షకులకు పరిపూర్ణమైన సంతృప్తిని కలుగజేస్తుంది.

దర్శకత్వం

దర్శకత్వం మంచి మార్కులనే స్కోర్ చేస్తుంది. కథా బలానికి సరితూగే చక్కని గెటప్ తీసుకువచ్చేరు దర్శకులు. ఆ గుడిలో పెళ్ళిచేసుకున్న తరువాత కారులో ప్రేయసీ ప్రియులిరువురూ రేడియోలో వినిపించిన పాటకు ఉద్రిక్తులై దాంపత్య జీవితాన్ని ప్రారంభించారన్న విషయాన్ని చెప్ప డంలో దర్శకుడు కృత కృత్యుడైనాడని చెప్పవచ్చు. గాని ఆ సందర్భంగా హరనాథ్, కె. ఆర్. విజయలు చూపిన అభినయం ప్రేక్షకులకు కాస్త ఓవర్‌గా తోస్తుంది అయినా ఆ విధమైన అభినయం ఆ సన్నివేశానికి అవసరమనే నా అభిప్రాయం.

హరనాథ్ భవిష్యత్తుకు

బంగారు మెట్టు

ఈ చిత్రంలో ద్వితీయార్థంలో హరనాథ్ అతి చక్కని నటన ప్రదర్శించారు. చిట్టి చెల్లెలు తల్లితండ్రులు చిత్రాలలో కోల్పోయిన ప్రేక్షకాభిప్రాయాన్ని ఈ చిత్రం ద్వారా హోప్ తీసుకు వచ్చారు. ఈతనికి 'బోయ్ మీట్ గర్ల్' పాత్రలు కాక యిలాంటి బరువయిన పాత్రలు లభిస్తే బాగుంటుంది. 'A' క్లాస్ హీరోగా స్థిరపడ్డానికి మరి కొన్ని యిలాంటి చిత్రాల

కత్తి పదునులాటి చూపది. ఉద్రిక్తపరిచే తొలియౌవనం. తనశక్తిమీద తన కేర్పడిన నమ్మకం ఎంతటిదో ఆ పోజు చూస్తే అర్థం అవుతుంది. పెదవుల్లో నిగనిగా భుజాల ఘుగ ఘుగా స్కాచ్ విస్కీని మరపిస్తున్నాయి. జగపతీ ఆర్టు పిక్చర్స్‌వారి "దసరా బుల్లోడు"లో చంద్రకళ.

ఆవశ్యకత వుంది. హరనాథ్‌గారు యికనైనా అలవాట్లకు బానిస కాకుండా బంగారు భవిష్యత్‌కోసం యికపై కృషి చేస్తారని నమ్ముదాము.

ఇతర నటీనటులూ—నటనలూ

మిగిలిన పాత్రధారులందరిలో మెచ్చుకోవలసింది రాజు బాబు, బేబీ రోజారమణిగార్లను. కథతో పెనవేసుకుపోయిన రాజ్‌బాబు పాత్ర ఆ పాత్ర కొక విలువనూ, యీతని ఆ నటనకు రాణింపునూ కలుగజేసింది. రోజారమణి (భక్త ప్రహ్లాద ఫేమ్) ప్రేక్షకుల హృదయాలను మరొకసారి 'టచ్' చేస్తుంది. మిగిలినవారిలో గుమ్మడి, సూర్యకాంతం, కె.ఆర్. విజయల అభినయాలు బాగున్నాయి. హీరోయిన్‌గా జమున

నటించివుంటే ఎంతో బాగుండేదనే అభిప్రాయం ప్రేక్షకులలో చాలా మందికి కలగుతుంది.

సాహిత్యం-సంగీతం

బొల్లిముంత శివరామకృష్ణగారి మాటలు చిత్రానికి చక్కని విలువ నిచ్చాయి. పాటల సాహిత్యంలో పుట్టిన రోజు సందర్భంగా శ్రీదేవి పాడిన పాటలోని సాహిత్యం ఆ వయసుకు సాధ్యం కానిది. మిగిలినవి సాహిత్యపరంగా ఎంతో బాగున్నాయి. జి. కె. వెంకటేష్‌గారి సంగీతం విన సొంపుగా వుంది. జోల పాట మినహా మిగిలిన పాటలన్నీ ఎంతో బాగున్నాయి. ముఖ్యముగా 'వ్రాశాను ప్రేమలేఖలెన్నో' అన్న పాట మరీ బాగుంది.

ఛాయాగ్రహణం ఫరవాలేదు. రికార్డింగు మాత్రం ఏమీ బాగాలేదు. ప్రేక్షకులకు చెవులు చిల్లులు పడిపోతాయి. ఈ రికార్డింగ్ డిఫెక్టువల్ల సంగీతంలోని సొబగు కాస్త తగ్గిందనవచ్చు.

ఏమయినా చక్కని చిత్రాన్ని అందించిన నిర్మాత దర్శకులిరువురూ అభినందనీయులు. ప్రతివారూ చూడదగ్గ చిత్రమిది.

పెద్దగా అలవాటు పడలేదింకా శోభన్‌బాబు. అదే హరనాథ్ అయితే ఆ చేతులు వుండవలసిన చోటే వుండేవి! కథానాయకి ముఖంలో రావలసిన రసపుష్టి వచ్చేది. చూద్దాం-శోభన్‌బాబు చంద్రకళను ఎంత సాధించగలడో రానున్న చిత్రాలతో!

"సంశయాత్మా వినశ్యతి...." సామెతగా వున్న "ఇద్దరమ్మాయిలు"

ఇద్దరు అమ్మాయిలకు యిద్దరు అబ్బాయిలు. కుదిరితే రెండు పెళ్ళిళ్ళు అవుతాయి. అవి సవ్యంగా జరిగితే కథే లేదు. ఈలోగా కొంచెం తికమకలు, అపోహలు వగైరాలన్నీ కలిస్తే చేంతాడంత కథ ముదురుతుంది. దానికి తోడు అమ్మాయిల పోలికలు కలిసి ద్విపాత్రాభినయానికి చోటిస్తే "ఇద్దరు మిత్రులు" లింగ పరివర్తనం పొంది పునర్దర్శనమిస్తారు.

అనవసరంగా నీతి ప్రవచనాలు వల్లెవేయని కథ. రామానుజానికి ఆస్తి పోయినా ఆత్మగౌరవం మిగులుతుంది. అయినా అవసరం వచ్చినప్పుడు అమ్మాయి పేరంటం కోసం తను పని చేసే దుకాణంలోంచి మల్లె పువ్వులాంటి తెల్లచీర దొంగిలించి తేవడానికి వెనుకాడడు. ఆమె స్నేహితురాలు భాను పట్నంలో చలాకీ పిల్ల. చలాకీ తనం ఎక్కువై గదిలో సినిమా స్టార్లకు బదులు రామకృష్ణపరమహంస పటాలతో కాలక్షేపం చేసే ఉత్తమ విద్యార్థిని. ఒక ఘోటక బ్రహ్మచారిని ఓ ఆటపట్టిస్తుంది. అకస్మాత్తుగా ప్రేమలోపడ్డ ఆ అమాయకుడు ఆ నాటకం బూటకమని తెలగానే మిత్రునికో జాబు వ్రాసి ఆ కపట ప్రేయసి ఫొటోను డ్రాయర్లో పెట్టి నీటిలోకి నిష్క్రమిస్తాడు! ఆ మిత్రునికి ఆ ప్రేయసి వాగ్దత్త ఔతుంది. పల్లె వాతావరణానికి ఇష్టపడని భాను తనకు డూప్లికేటుగా చంద్రను పంపిస్తుంది. ఆమెను మొదట్లో తృణీకరించినా కళ్ళల్లో నిర్మలత్వాన్ని పసి గట్టగల మధు డ్యూయట్ల వ్యవహారంలోకి దిగుతాడు. భాను తన అభిప్రాయాన్ని మార్చుకొని మధుని ప్రేమించడం మొదలు పెడుతుంది! త్యాగమూర్తియైన చంద్ర నిష్క్రమించడానికి ప్రయత్నిస్తుంది. కాని పాపం ఆమె ఆ పనికి మన నాటు రైళ్ళను నమ్ముకొంది. ఏంజేస్తాం! ఒకోమాటు రైళ్ళు ఉన్న స్టేషన్నుంచి కదలవు. కదిలినా వాటి చీమ నడకలో, ఆ స్టేషన్లోనో పక్క స్టేషన్లోనో హీరో రైయ్యిమని జీపులోవచ్చి ఆమెను జబ్బ పుచ్చుకొని లాక్కుపోగలడు!

మనసు మంచిదారిలో పడ్డ భాను పశ్చాత్తాపంతో చనిపోయిన శ్రీరాంను కలసుకోవాలని "మరపురాని కథను" మరో మారు జ్ఞాపకంచెయ్యబోతే (మహమ్మద్ కొండ దగ్గరకు పోబోతే కొండ మహమ్మద్ దగ్గరకు వచ్చినట్లు) ఆ శ్రీరాం గుమ్మం వద్ద ఎదురౌతాడు. ఆమె "దయ్యమేమో" అని భయపడ్డా "కాదు కోయవాళ్లు రక్షించార"ని భరోసా యిస్తాడు. అటువంటి కోయవాళ్ళు లోగడ "పతియే ప్రత్యక్ష దైవం" "ఇలవేల్పు" లాంటి చిత్రాల్లో విమాన ప్రమాదం వాతబడ్డ నాయకుల్ని రక్షించి కోయ డాన్సు చేసి వినోదాన్నిచ్చేవారు. ఇప్పుడు మాత్రం. ఫ్లేష్ బాక్ లో అటువంటి వృత్తాంతాలు లేకుండా నేపథ్యంలోనేవుండి టూకీ కథనంతో తేల్చేశారు. ఇంకొంచెంసేపుంటే కీర్తిశేషులు రామానుజంగారు, కనీసం ఏ గోడమీద ఫోటో రూపంలో కూడా లేని రిటైర్డు ఇంజనీరు గారి భార్యగారు కూడా లేచి చక్కావచ్చి గ్రూప్ ఫోటోలో జేరిపోదురేమో. ఆ భయంతోనే లాగుంది. ఇంజనీరుగారు గబగబా పెళ్ళి శుభలేఖను డిక్టేటు చేస్తూంటే ఓ పట్టాన్న ముహూర్తాలు కుదర్చని పాతశాస్త్రుల్లుగారు మారు మాట్లాడకుండా స్టెనో గ్రాఫరులాగ వ్రాసుకుపోయారు. శుభమస్తు!

సినీమా కలర్ది కాబట్టి కొండాపురమైనా కొక్కిరపాలెమైనా నిండా పార్కులూ పూల తోటలూ నానా వనాలూ సెలయేళ్ళూ జలపాతాలూ వుంటే తప్ప కన్నుల పండగ పూర్తి గాదు. వీలున్నంత వరకూ బ్యూటీ స్పాట్ లు అనదగ్గవన్నీ లొకేషన్ షూటింగులో ఇమిడిపోవాలి. కలర్ లో స్ఫుటంగా అనాలంటే డ్రెస్‌లు సైతం శ్రీచూర్ణంరంగులాంటి గాఢీ కలర్స్ వాడబడాలి. వ్యవసాయ ప్రదర్శనంలో ఓపెనింగ్ రిబ్బన్, పళ్ళెం మీద గుడ్డ దగ్గర్నుంచీ హీరోల షర్టుల వరకూ ఆ రంగులే వాడబడ్డాయి. పంచాంగ ఫలాల్లో ఒకవేళ ఆ రంగు సూచించబడిందేమో!

చాంబర్లేను గొడుగు, చర్చిల్ చుట్ట లాగే వాణిశ్రీ నటనకు "పూనకం" సన్నివేశం ప్రధానాంశం. ఆ విషయంలో "కథానాయిక మొల్ల"కే వేరే దారిలేదు! మరి హిప్పీ వేషంవేసే భానూ విషయంలో చెప్పాలా! సూర్యకాంతం ఆట కట్టించడానికి ఒక చిన్న చిట్కా అది. ఇక నటన విషయమంటారా, రెండు వాణిశ్రీల ముందూ పాపం నాగేశ్వరరావు బొత్తిగా ఒక్కరైపోయారు! 'అక్కడికీ ద్వేషించేటప్పుడు సగం నిక్కర్లూ, లవ్ డ్యూయట్లు పాడి ఆడేటప్పుడు పొడుగు పాంట్లూ ధరించారు! స్వచ్ఛంగా సంభాషణలు అంతకంటె గొప్పగా మీటింగులో స్పీచ్ లూ యిచ్చారు.

—సత్యం.



పేరుగల యిటువంటి పురాణ పాత్రలకు పడుచు దనం ఉట్టిపడే యిటువంటి యువకులనే (జయకృష్ణ) వేసి ఫుల్ లెంక్తు ప్రోత్సాహం ఎప్పుడిస్తారో మన నిర్మాతలు....!

జయకృష్ణ పరిచయం

నిండు సంసారంలో హీరో అనిపించుకున్నాడు జయకృష్ణ. నిజానికా చిత్రానికి హీరో ఎన్. టి. ఆర్. కాని కొత్త నటుడుగా మంచి పాత్రపడడం, అదీ ఎన్.టి.ఆర్. తర్వాత చెప్పుకోదగినది కావడం అతడికి కొత్త 'లిఫ్టు' యిచ్చాయి. ఆ చిత్రం చూసిన ప్రేక్షక సంఘం జయకృష్ణను. ఉత్తమ సహాయనటుగా ఎన్నుకుని సత్కరించింది. అర్హత గల కొత్త నటీనటులకు పరిశ్రమలో సహజంగా ఎన్ని చికాకులు ఎదురుపడతాయో అన్నీ ఆ చిత్రానికి ముందూ వెనుకా కూడా జయకృష్ణకు తారసపడ్డాయి. "ప్రయత్నం మనది. ఫలితం దేవుడిచ్చేది" అన్న జిజ్ఞాసగల వాడు గనుక ఓర్పుతో ప్రయత్నాలు చేస్తూనే వున్నాడు. "సతీ అనసూయ" రంగుల చిత్రంలో మహావిష్ణువుగా నటిస్తున్నాడు. పురాణ పాత్రలకు తగిన అందమైన ముఖం అని "దేవుని గెలిచిన మానవుడు"లోనే అనిపించుకున్నాడు.

ప్రస్తుతం మోడరన్ థియేటర్సువారు తీస్తున్న క్రెయిమ్ థ్రిల్లర్‌లో మంచి పాత్ర మరొకటి పడింది. పరిస్థితుల మేరకు రెండు మూడు చిల్లర మల్లర వేషాలుకూడా నిర్వహించాడు. "ప్రస్తుతం శ్రీ బి. ఎ. ఎస్. వంటి వారి చేతుల్లో పడ్డాను. నాభ్యూచర్ను గురించి నాకు అదో తృప్తీ ఆశావున్నాయి" అంటున్నాడు. కృతిజ్ఞతా నీతీ అంతగా లేని యీ పరిశ్రమలో నెగ్గుకు రావడం అంటే నరకాన్ని జయించి తిరిగి రావడం" అంటూ వుంటాడు జయకృష్ణ అప్పుడప్పుడు. ముఖ్యంగా శ్రీ గిడుతూరిని తల్చుకున్నప్పుడల్లా! ఎందుకో అతనికీ ఆయనకీ తెలియాలి! వీరోచితమైన పాత్రలకూ విలన్ పాత్రలకూ సాఫ్టరోల్స్‌కూ కూడా తగిన వయస్సూ. అందచందాలూ ముఖమూ జయకృష్ణ సొమ్ములు. మొన్నటి హీరోల్ని చూశాం. నిన్నటి వాళ్ళని చూస్తున్నాం. రేపటి హీరో కాగలడు జయకృష్ణ అందరూ ఆశీర్వదిస్తే-ప్రోత్సహిస్తే.



సాంఘికాలకు కావాలంటారా....ఎలా వున్నాడు....?

సుప్రజా పిక్చర్స్ వారి
కిలాడీ సింగన్న
కథ స్క్రీన్‌ప్లే డైరెక్షన్
ఐ.యస్.మూర్తి
నిర్మాతలు
టి.ఆర్.చక్రవర్తి
ఐ.యస్.కె.మూర్తి

దీపావళి

శుభాకాంక్షలు

JAP

జగపతి ఆర్టు పిక్చర్స్

మద్రాసు-17

ఒప్పుకుంటున్న తప్పులు: ఒప్పులు నటసామ్రాట్‌తో నాలుగు క్షణాలు

(గుంటూరు ఏ. ఎన్. ఆర్. కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం ప్రముఖనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరావును వారి జన్మదినమైన సెప్టెంబరు 20 వ తేదీన వారి స్వగృహంలో కలుసుకున్న సందర్భంగా దాదాపు రెండు గంటల సేపు జరిగిన అభినందన పూర్వక సమావేశంలో వారు వెల్లడించిన అనేక అభిప్రాయాలను యిష్టాగోష్టి రూపంలో ఈ దిగువ పొందు పరచడమైనది.)

ప్ర: ఆ మధ్య విజయవాడలో జరిగిన ఓ సాంస్కృతిక సదస్సులో మాట్లాడుతూ కవిలాగే నటుడుకూడా తన మనసులో సంకల్పించుకున్న దానిని అభినయ రూపంగా ప్రదర్శించడానికి కళాకారుడికి నిరంకుశత్వం ఎంతయినా అవసరమన్నారు. అయితే అలా నటుడిలో నిరంకుశత్వం ప్రవేశించడం మొదలెడితే నటనలో ఒక రకమైన నిర్లక్ష్య ధోరణి ప్రబలి అహం పెరిగే అవకాశాలున్నాయి. ఏమంటారు మరి?

జ: కాదనను. అయితే "నిరంకుశత్వం" అని నేనెందుకన్నానంటే స్థిర సంకల్పాన్ని బలవత్తరంగా చిత్రించుకోడానికి జస్ట్ Emphasis గా ఆ పదాన్ని వాడాను. ఆ విధమైన యిగిరిపోని ఆత్మ విశ్వాసం కళాకారుడ్ని అంటి పెట్టుకుని వున్నప్పుడే తాను సంకల్పించిన దాన్ని అంత గొప్పగానూ ప్రస్ఫుటం చేసే వుత్సుకత ఏర్పడుతుంది. పోతే, మీరు చెప్పినట్లు ఈ ఆత్మవిశ్వాసం హద్దులుదాటి పెరిగిపోతే వూహించలేని నిరంకుశత్వం రెచ్చిపోయి నటుడికి పతనం తథ్యమవుతుంది.

ప్ర: మీ నటనను ఆకాశాని కెత్తేసిన ధర్మదాత చిత్రంలో మీ పాత్ర నిర్వహణపై ఒక చిన్న విమర్శ. పాత్ర ప్రథమార్ధాన్ని మీరు పోషించిన తీరులో రాజారఘుపతిరావు స్వరూపం కన్నా కూడా పాత్రను నిర్వహిస్తున్నది నాగేశ్వరరావు అనే నీరస భావం కలిగింది. ఒప్పుకుంటారా?

జ: ఒప్పుకోలేను. ఎందుచేతనంటే లక్ష్యసిద్ధికోసం పట్టుదలతో పరువుకోసం ప్రాకులాటతో స్టేటస్ కోసం ప్రాణాల్నికూడా లెక్కచేయక బిర్రబిగుసుకుపోయే వ్యక్తి రాజా రఘుపతిరావు. నిజానికి పాత్ర ప్రథమార్ధ స్వరూపానికి ఈ నాగేశ్వరరావు పెర్సనాలిటీ ఏ మాత్రం చాలదు. కానీ ఆలోపాన్ని పూరించడం కోసం లేని రియాలిటీ కోసం నాలాటి కళాకారుడు తప్పని సరిగా నటనలో

కమ్మగా నవ్వగలడు. అలా కవ్వించగలడు. అదంతా మనసులోంచే వస్తోంది అనుకుంటారు మనుషులు ఎదురుగా వున్నంత సేపూ. ఆలోపలున్న దేమిటో తెలుసుకున్న వాళ్లెవరూ లేరింతవరకూ! "దసరాబుల్లోడు"లో యీ ట్రిక్ ఎవర్నీ పడగొట్టడానికో చూడకుండా ఎలా చెప్పగలం?

నలుగుర్లో ఆడది గొల్లున ఏడిచినా మనకంత సానుభూతి కలగదు. ఒంటరిగా కనుపించి కాస్త కళ్ళు తడిచేసుకుందా గిలగిలమని దెబ్బతిన్న పక్షిలా పడిపోతాం. అంజలీదేవి కలతకూ కన్నీళ్ళకూ కారణం "దసరాబుల్లోడు"లో తెలుస్తుంది.

ఆర్టిఫిషియాలిటీకి సిద్ధపడక తప్పదు. ఆ దృష్టిలో నాగేశ్వ్రరావును వూహించుకోలేని ఆ పాత్రలో నిలబడి తీరడానికి ఆ రకమైన కృషి చేశాను.

ప్ర: మీ "మరో ప్రపంచం"లోని తొమ్మిదిమంది యువకులకు ఆదర్శ పురుషుడు బాపూజీ. కానీ బాపూజీ ఆశయం ఎంత గొప్పదో ఆచరణలో కూడా అంత గొప్పగానూ వుండాలని ప్రవచించారు. మరి మీరు చూపించిన మరో ప్రపంచ స్థాపకులు ఆయన ఆశయ సాధనలో సఫలీ కృతం కాలేక తప్పు త్రోవ ననుసరించారు. యిది ఎలా సమర్ధనీయం?

జ: పూజ్య బాపూజీ ఆశయాన్ని సాధించడానికి తొమ్మిది మంది యువకులు గురుతరమైన బాధ్యతను వహించి మరో ప్రపంచంను సాధించడంలో దేశ కాల మాన పరిస్థితుల దృష్ట్యా తప్పని సరిగా కొందర్ని మానసికంగా మాత్రమే బాధ పెట్టవలసి వచ్చింది. వాళ్ళు తప్పు చేసింది. చేసారని అన్పించేది వొక్కటే. అది పిల్లల్ని ఎత్తుకపోవడం. ఏది ఏమైనా నిస్వార్థహృదయంతో వుత్తమ లక్ష్యాన్ని నెరవేర్చడానికి మాత్రమే గదా అలా జరిగింది. మరి మనం విశాల భావంతో వాళ్ళను క్షమించ గలగాలి.

ప్ర: అయితే తిరిగి గాంధీజీ ఈ దేశంలో జన్మించి మన మధ్యకు వచ్చినా ఆయన తొలినాటి భావాలూ విధానాలూ మానవాళిమీద పని చేయవంటారా?

జ: అలానే భావిస్తున్నాను. మానవతకు నిర్వచనాన్ని పూర్తిగా విస్మరించి సంచరిస్తున్న మనుషుల మధ్యకు గాంధీజీ తిరిగి వచ్చి ఎంత వరకు కృత కృత్యులు కాగలరన్నది ఆలోచించ లేక పోతున్నాను.

ప్ర: పోతే, మరో ప్రపంచాన్ని వొకటికి రెండుసార్లు దర్శించిన తరువాత ఆప్రపంచాన్ని సాధించడానికి మరో మార్గమేదైనా మీ మనసుకు తోచిందా?

జ: చిత్రం రెండు మూడుసార్లు పరిశీలనగా చూచిన మీదట ఒక్కటే ఆలోచన తోచింది. ఆ తొమ్మిది మంది యువకులు బయటి వారందరి పిల్లల్ని ఎత్తుకపోకుండా ఆక్షేపణ లేని సముంజస మనిపించే విధంగా అనాథలైన పిల్లల్ని అవిటి వారిని చేసి వారి భవిష్య జీవితంతో చెలగాట మాడుతూ వారిలో చైతన్యాన్ని, ఆలోచనల్ని సమాధి చేసి బానిస ప్రవృత్తికి లోబరచే పెద్ద మనుషుల కబంధ హస్తాల్లో నలిగిపోతున్న పసి వాడని పసి మొగ్గలను ఆ వాతా వరణం నుంచి తప్పించడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకునివుంటే మరింత గొప్పగా వుండేదే మోనన్పించింది. అలాగే పతాక సన్ని వేశాల్లో ఆ యువకుల మీద మరింత సానుభూతి ప్రేక్షకుల నుంచి లభించేదని నా నమ్మకం. అయితే ఈ ఆలోచన కలిగిన సమయానికి చిత్రం ప్రేక్షకుల ముందు వుంది.

ప్ర: మీ ఆలోచన ప్రకారం చూస్తే మీ మరో ప్రపంచం పేద పిల్లలకు మాత్రమే పరిమిత మవుతుంది. అంటే ధనికుల పిల్లలకు ఆ ప్రపంచం అనవసరమనా మీ వుద్దేశ్యం?

జ: అలా ఎంత మాత్రం కాదు. కట్టుకోవడానికి బట్ట, తినడానికి తిండి. నా అనేవాళ్ళు లేక అలమటించే అనాథలకు. అభాగ్యులకు ముందు అవకాశం కలగ జేయాలన్నదే నా వుద్దేశ్యం. మరి వొంటినిండా బట్ట, కడుపు నిండా తిండి వున్న తరువాతే కదా ఏ మరోప్రపంచం గురించిన ఆలోచనైనా?......

ప్ర: చక్రవర్తి చిత్ర నిర్మించిన రెండు చిత్రాలు సుడి గుండాలు, మరో ప్రపంచం దర్శించిన తరువాత ఒక అభిప్రాయం కలుగుతున్నది. రెండు చిత్రాల్లోనూ క్రైమ్ మెంటాలిటీ ద్యోతకమవుతున్నది. నేరాన్ని చేయడం, ఏ పరిస్థితులు ఆ నేరాన్ని చేయించినవో వివరించడం, సానుభూతిని కలగజేయడం. యిలా సాగుతూ పోతే ప్రతినేరం వెనుకా ఒక అందమైన గాథ వుంటూనే వుంటుంది. మరి యిలాటి వాతావరణాన్ని ప్రోత్సహించడం అంత ఆరోగ్యకరం కాదేమో?

జ: మీ అభిప్రాయానికి, సూచనకి కృతజ్ఞుణ్ణి. ఒక సమస్యకు కొంత బలి జరిగినప్పుడే ఆ సమస్యను గురించిన ఆలోచన, సమస్యకు దారి తీసిన పరిస్థితులు వెలుగులోకి రా గలుగుతాయి. అలాంటప్పుడు ఈ క్రైమ్ ఎలిమెంట్ తప్పని సరి అవుతుంది. కాగా, మేము నిర్మించే చిత్రాలే ప్రస్తుత ప్రజా వ్యవస్థను మార్చివేయగలవని అనుకోను. కేవలం ప్రజల్లో ఒక రకమైన ఆలోచనకు వుత్తేజితుల్ని చెయ్యడానికి ప్రయత్నించడం మాత్రమే మా ఉద్దేశ్యమని మరోసారి మనవిచేస్తున్నాను.

ప్ర: చక్రవర్తి చిత్రవారి తదుపరి ప్రయత్న మేమిటో?

జ: ప్రస్తుతం కథాన్వేషణలో వున్నాం. బహుశా 1971 ప్రాంతాల నిర్మాణం ఆరంభం కావచ్చు.

ప్ర: పరిశ్రమలో ప్రేక్షకుల్లో ఓ ట్రేడ్ మార్క్‌ను సంపాదించుకున్న విఠలాచార్యగారి చిత్రంలో నటిస్తున్నారట....?

జ: ఆయన చిత్రంలో నటించ కూడదని, నటించరాదని నేనెప్పుడూ అనుకోలేదు. మరెక్కడా అనలేదు. కథ మంచిది. నా పాత్ర కూడా విశిష్టమయినది. అప్పట్లో కోయంబత్తూరు శ్రీరాములునాయుడు నాగయ్యగారితో తీసిన 'పేదలపాట్లు' తెలుగు దేశంలో ఎంతరెస్పాన్స్ పొందిందో తెలియనిది కాదు.

ప్ర: మరొక నిర్మాత 'విజయం మనదే' నిర్మించిన నందమూరి సాంబశివరావుగారు కూడా మీతో ఓ చిత్రం తీయాలనుకుంటున్నారట....?

జ: నాగేశ్వరరావుతో ఓ చిత్రంతీయ్యాలనుకునే అనేకమంది నిర్మాతల్లో ఆయన వొకరు కావచ్చు. కానీ ఆయన అనుకుంటున్న దాన్ని యింతవరకూ నాతో మాత్రం అనలేదు.

ప్ర: బుద్ధిమంతుడు చూచిన తర్వాత ఓ అభిప్రాయం కలిగింది. బాల్యమిత్రులుగా ఆదర్శ వ్యక్తిత్వాలు కలిగిన పురాణ పురుషులైన శ్రీ కృష్ణ కుచేలుల అమర మైత్రీ గాధను మీ ద్విపాత్రాభినయంతో నిర్మిస్తే బాగుంటుందని మా సూచన. ఏమంటారు మరి?

క్లోజప్‌కు పోజిచ్చినప్పుడు అనవసరం అనిపించే ఆ పైచూపు మానాలి కాంతారావు, మేకప్ వీర్రాజు పూర్తిచేసిన 'కత్తికి కంకణం' చిత్రంలో (సోషల్‌కాదు) దుస్తులుకూడా బాగున్నాయి మరీ గాడీగా లేకుండా!

జ: మీ అభిప్రాయానికి కృతజ్ఞుణ్ణి. ద్విపాత్రాభినయం చూడటానికి ఎంత అందంగా వుంటుందో నటుడికి ఎంతో రిస్క్ వుంటుంది. ఈ మధ్య ఎక్కువగానే ఆ రిస్క్ తీసుకుని వున్నాను. అయినా ఏ నిర్మాతయినా మీరు చెప్పిన వుద్దేశ్యాన్ని తెలియ జేసినప్పుడు తప్పక మీ కోర్కను తీర్చగలను.

ప్ర: నటుడుగా వుత్తమ స్థాయిలో వినుతికెక్కారు. మరి వుత్తమ దర్శకుడిగా ఎప్పుడు దర్శనమిస్తారు?

జ: నటుడిగా తీయని జీవితాన్ని వెళ్ళబుచ్చుతున్న నేను ఓ చిత్రానికి దర్శకత్వం వహించాలన్న ఆలోచనకు, ప్రేరణకు లోనుగాలేదు. యిప్పట్లో అలాటి అవకాశమేదీ కూడా తీసుకో దలచలేదు. ఒకవేళ దర్శకత్వం మీద అంత మక్కువ ఎప్పుడైనా ఏర్పడితే ఆ చరణమాత్రం నటుడిగా నా చరమ దశలో మాత్రమే జరుగుతుంది.

కాలికి బలపం కట్టుకుని ఆఫీసులంట తిరిగితే కళాకారుడు కాదనుకుంది నాగభూషణాన్ని ఫిలిం పరిశ్రమ. ఆ పరిశ్రమే యీనాడు ఆయన లేనిదే నేను లేనంటోంది. కేరక్టర్ యాక్టరుగా పేరంది—తీస్తున్న స్వంత చిత్రంలో (ఒకే కుటుంబం) యిదో బాణీ.

ప్ర: మరి వొకరి దర్శకత్వంలో నటిస్తున్నప్పుడు ఆటోమేటిక్‌గా నేనే దర్శకుణ్ణయివుంటే యిలా తీసేవాణ్ణి అనే ఆలోచన మీకు ఎన్నోసార్లు కలిగి వుండాలి. ఆ భావనయినా మిమ్మల్ని దర్శకత్వానికి ప్రేరేపించక పోవడం ఆశ్చర్యంగానే వుంది. ఏమిటి మీ సమాధానం?

జ: అనిపిస్తుంది. అలా అనిపించకపోతే బాధ్యత కోసం ఏదో మెకానికల్‌గా పని చేయడమవుతుంది. అందుచేత ఆశ అనేది ఎప్పుడయినా చిగురించవచ్చు. ఎటు తిరిగీ దర్శకత్వం విషయంలో నాకు కొన్ని అభిప్రాయాలున్నాయి. దర్శకుడు తండ్రి లాంటివాడు. నటీనటులు బిడ్డల్లాంటి వారు. మరి తండ్రి లాంటి దర్శకుడు తన ప్రతిభా సంపత్తులకు ప్రతీకగా ప్రతి ఆర్టిస్టూ (హీరో నుంచి ఎక్స్ట్రా వరకూ) పెర్ఫెక్టుగా వుండాలని అమితంగా ఆశిస్తాడు. కాని బిడ్డలాంటి నటీనటులు ఎవరి బాగోగులు వారి వరకే ఆలోచించుకుంటారు. అది సహజం కూడా. అందుచేత బిడ్డ దశలోనే వున్న నేను ఒక్కసారిగా తండ్రి స్థానాన్ని ఆక్రమించుకుందా మనుకోడం సమంజసం కాదు. తండ్రి సంపూర్ణ వ్యక్తి. నాలో ఆ తండ్రి రూపాన్ని చూసుకుని విశ్వాసాన్ని పొందిన మరుక్షణం ఎలాటి అభ్యంతరం లేకుండా, నిస్సంకోచంగా పరమానందంతో దర్శకత్వాన్ని స్వీకరించడం జరుగుతుంది.

ప్ర: మీ చిత్రాలు కొన్ని విజయవంతంగా నడిచినా 100 రోజులు నడవకపోవడం పై మీ అభిమానుల అభియోగానికి మీ సమాధానమేమిటి?

జ: నిజానికి విజయవంతమయిన చిత్రం 10వారాలు నడవడం శ్రేయస్కరం. అటు తరువాత వచ్చే కలక్షన్స్‌లో నిర్మాతకు చేరేది రూ 100/-లో పదే వుంటుంది. కాగా పబ్లిసిటీ, ఫంక్షన్స్‌తో మరింత కొట్టుకు పోతుంది.

ప్ర: వ్యాపార దృష్టిలో మీ అభిప్రాయం వాస్తవమే కావచ్చు. కానీ చిత్ర విజయానికి ప్రేక్షకుల కొలబద్ద 100 రోజుల నడకే అనేది మీరు గుర్తుంచు కోవాలి....!

జ: నిజమే. అందుకే కొన్ని తప్పుని సరి అవుతున్నాయి. ఎంత వద్దనుకున్నా కొన్ని శతదినోత్సవాలకు విధిగా అంగీకరించడం జరుగుతున్నది.

ప్ర: శెలవు తీసుకోబోయే ముందు మీకు మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు అందజేస్తున్నాము....

జ: కృతజ్ఞుణ్ణి. ఒక్క విషయం. నాకుగా యిలాటి వాటి మీద పెద్ద మక్కువలేదు. ఆ సందర్భంగా నా యింట ఎలాటి ఫంక్షన్స్ జరుగవు. ఆ మధ్య మిత్రులు బాపూ రమణలు 'బుద్ధిమంతుడు' నా జన్మదిన కానుకగా విడుదల చేసిన తరువాతనే ప్రేక్షకుల్లో అభిమానుల్లో నా పుట్టిన రోజుకు గుర్తింపు వచ్చిందని నా విశ్వాసం.

(ఎన్నో మరెన్నో విషయాలపై విసుగు చెందక వుత్సాహంగా మా సందేహాలకు సమాధానాల్ని యివ్వడానికి అంగీకరించి, ఆదరించిన స్నేహశీలి అక్కినేనికి "కాగడా" ద్వారా మా కృతజ్ఞతాభివందనములు)

శ్రీ ఎన్. వి. చలపతి,
ఎ. ఎన్. ఆర్. కల్చరల్ అసోసియేషన్
గుంటూరు.

వార్తలు-విశేషాలు

కథాకథనంలో విఠలాచార్య కొత్త బాణీ

"మొత్తంమీద ఫోక్‌లోర్స్ యింకెవరూ ముట్టుకోకూడదు బాబోయ్ అనేలా చేశాను. యిప్పట్లో నేనేకాదు— యింకెవరూ కూడా ఆ జోలికి పోలేరు" అన్నారు శ్రీ విఠలాచార్య నవ్వుతూ యిటీవల. ఆయన స్పోర్టివ్ నేచర్‌ను అభినందించాను. తనకూ రామారావుకూ మధ్య కొందరు అనుకుంటున్నట్టుగా ఏ వ్యత్యాసాలూ లేవనీ రావనీ అంటూ కొంతమంది అలా భావించడం అవివేకమన్నారు. నేనేదో ఆయనకు దూరమై పోయానని భావించి కొంతమంది ఆయని నిర్మాతలే నన్ను ఆయన ఎదురుగా పలకరించడానికి శంకించి అస్పృశ్యుడుగా ట్రీట్ చేశారు. అన్నారాయన మరోసారి పగలబడి నవ్వుతూ. తను నాగేశ్వరరావుతో చిత్రం తియ్యడానికి గల కారణాల్ని చెబుతూ "నేను అందరి హీరోలతోనూ చిత్రాలు తీశాను. నాగేశ్వరరావుతోకూడా తియ్యాలనుకున్నాను. తీస్తున్నాను. ఇది కేవలం వ్యాపారం. ఒకరితో వ్యత్యాసం గాని మరొకరితో స్నేహంగాని వూహించుకోవడం భ్రమ" అన్నారు. "మీరు ఒక మంచి చిత్రాన్ని తియ్యాలి. ఆ ప్రామిస్ నాకు చెయ్యాలి" అన్నారట నాగేశ్వరరావు. కథ విన్నాక "అది మంచి పిక్చరు అవుతుంది" అని ఆమోదించారట. "మీకు ఎన్ని కాల్ షీట్లు కావాలి?" అని అడిగారట నాగేశ్వరరావు. "నాకు 50 కావాలి. ఒక పది రిజర్వులో వుంచాలి. అప్పుడే క్వాలిటీ పిక్చరు తియ్యగలను" అన్నారట విఠలాచార్య. "మీరు 50 అడిగారు. నేను 60 యిస్తున్నాను" అని వాగ్దానం యిచ్చారట నాగేశ్వరరావు. చిత్రాల్లో క్వాలిటీ చచ్చిపోవడానికీ తద్వారా చిత్రాలు పరాజయం పొందడానికీ కేవలం ఆర్టిస్టులు తగినన్ని కాల్ షీట్లు యివ్వక వేధించడమే కారణంగా నిర్వచిస్తూ శ్రీ విఠలాచార్య "ఏ చిత్రమైనా ఫెయిల్ అయిందంటే అందుకు బాధ్యులుగా నిర్మాతల్నీ దర్శకుల్నీ నిందిస్తారు ప్రేక్షకులు. కాని అసలు కారణాలు వారికి తెలియవు. ఒక ఆర్టిస్టు 50 కాల్ షీట్లలో పనిచెయ్య వలసివుంటే ఆ వ్యక్తి పాతిక కాల్ షీట్లు యిచ్చి అందులోనే పనిమొత్తం పూర్తిచేసుకోమంటే క్వాలిటీ ఏమొస్తుంది గనుక?" అని ప్రశ్నించారు. నాగేశ్వరరావుతో తీసే చిత్రం వచ్చే మే నెలలో ప్రారంభమౌతుందనీ యీలోగా ఒక చిన్న చిత్రం తీస్తున్నాననీ చెప్పారాయన. ఇది పై నెలలో ప్రారంభమౌతుంది. దెయ్యాల పేరుతో జరిగే కొమ్మూరి సాంబశివరావు వ్రాసిన ఒక మిష్టరీ కథ యీ చిత్రం. కథ విన్న తర్వాత విఠలాచార్య ఫోక్‌లోర్స్ ఒదిలేసి ఒక కొత్త విధానానికి ఒరవడి దిద్దబోతున్నారనిపించింది. అది సక్సెస్ అయితే శ్రీ భావనారాయణకూడా ఆ బాట తొక్కవచ్చు! మరో దెయ్యాల కథ రావచ్చు!!



పరువంతోకూడిన పెదవుల్లోని పసితనం అమాయకమైన కళ్ళూ అతిసుకుమారమైన చెక్కిళ్ళూ జరీఅంచు వెనుక వెడల్పౌ సొగసైన గళం అన్నిటివి పరిపాలిస్తోంది నల్లత్రాచువంటి ఆ నల్లని జడ. పనికిరాదనుకున్నారు తెలుగువాళ్ళు. గనుకనే పదిలక్షలడగబోతోంది రేపు పరాయి దేశంలో! మహానటీ—విజయోస్తు!



అంతస్తు ఔన్నత్యం ఎంతటిదో మనసంత మధురమైన మనిషి శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు. ఆ కళ్ళలోని తీక్షణతా మదిలోని ఆర్ద్రతా ఎప్పుడూ పోటీ పడుతూ వుంటాయి. ఎదుటి వారిలో భయం భక్తి ప్రేమ పుంజుకోగల ప్రిన్సిపుల్స్ ఆయనకు జన్మతః వచ్చాయి. అల్లుళ్ళకోసం అన్నపూర్ణా ఆర్టు పిక్చర్స్ బేనర్‌మీద తీస్తున్నారు ప్రస్తుత చిత్రం.

పూర్ణచంద్రరావు ప్రయాసకు మారు పేరు రౌడీ రాణి

"విజయ లలిత రాజుబాబుల కేస్టింగ్‌తో నాలుగు లక్షల పాతికవేలు ఒక చిత్రానికి ఖర్చుపెట్టానంటే నన్ను చూస్తే నాకే సిగ్గేస్తోంది. సినిమా తియ్యడానికి నేను పనికిరానేమో అనిపిస్తోంది" అన్నారు "రౌడీ రాణి" నిర్మాత శ్రీ పూర్ణచంద్రరావు ప్రస్తావ వశాత్తూ. "ఏ పరిస్థితులలోనూ మూడున్నర లక్షలకు మించకూడదని అంచనా వేశాను. కాని పరిస్థితులు నా అంచనాలను తల్లక్రిందులు చేశాయి" అన్నారాయన బాధగా. "నేను వేసుకున్న మూడు నాలుగు పెద్ద సెట్స్ను మరో నిర్మాతకూడా ఉపయోగించుకుంటా నన్నాడు. అందువల్ల సగం కలిసి వస్తుంది గదా అని చక్కటి సెట్స్ వేశాను ఎక్కువ ఖర్చుపెట్టి. కాని నా షూటింగు అయిపోగానే ఆ నిర్మాతకు ఉపకరించకుండా స్టూడియోవారు సెట్స్ డిస్‌మాంటిల్ చేసేస్తూ వచ్చారు. మొత్తమంతా తడిపి మోపెడై నామీదేపడింది. యిది అనుకోని పరిస్థితి. యిలాగే అనేక అవాంతరాలు వచ్చాయి. అంచనాలు తల్లక్రిందులైనాయి." అన్నారు వివరణగా. కథలో బలం విజయలలిత వీర విహారం జనానికి బాగా పడతాయని ఆశించవచ్చు అంటున్నారు చూసిన వాళ్ళు. యీ చిత్రంలో విజయలలిత స్వయంగా ముష్టి యుద్ధాలుచేసి హీరోలనుకున్న వాళ్ళని సిగ్గుపడేలా చేసిందట. చిత్రంలో ఆమె స్వారీచేసిన రేసు గుఱ్ఱం షూటింగు మధ్యలో హృద్రోగంతో అస్తమిస్తే కాంపెన్‌సేషన్‌గా 4 వేలు ఒదిలిందట. ఖర్చు ఎంత ఎక్కువైనా యీ చిత్రమూ కథానాయకి విజయలలితా కూడా శతథా విజయదుందుభి మ్రోగిస్తారని ఫిలిం పరిశ్రమలో వదంతి. సెన్సారు వాళ్ళు మొదట యీ చిత్రాన్ని 'బేన్' చేద్దామని నిశ్చయించుకున్నా విపరీతమైన పోరాటంమీద చివరికి ఏ సర్టిఫికెట్టు యిచ్చారట. చివరకు సెన్సారువారి అభీష్టంమేరకు 'లా' ప్రకారం ముగింపుకూడా సహజంగా చిత్రీకరించబడిందిట. మొత్తంమీద అనేక కారణాలుగా మద్రాసు ఫిలిం పరిశ్రమలో యిటీవల విపరీత సంచలనాన్ని సృష్టించిన చిత్రమిది. మంచి చెడ్డలు ప్రేక్షకులే నిర్ణయిస్తారు. మంచి మనిషి పూర్ణచంద్రరావుకు విజయం లభించాలని ఆశిద్దాం.

ఆడపిల్ల! అందునా అందగత్తె బాగుండాలి శతధా!

తెలుగు తెర అందాల నటి వాసంతి తెరకు కరువైనా నిర్మాతగా భాసిల్లాలని వాంఛించారు శ్రేయోభిలాషులు. ఆమె 'భలేపాప' చిత్రం తీస్తోంది. కొంతపని జరిగాక దర్శకుడు శ్రీరామచంద్రరావు కృష్ణ చిత్రాలతో విపరీతమైన బిజీకావడంతో ఆమె అతన్ని కాదనుకుని అతని ఆమోదంమీదే శ్రీ కె. ఎస్. ప్రకాశరావును దర్శకుడుగా పెట్టుకుంది. యిదిగాక అనివార్యంగా యింకా కొన్ని మార్పులు కూడా జరిగాయట. మరి కొంతపని జరిగాక శ్రీ రంగారావు మరీ బిజీ ఆర్టిస్టు అయిపోవడంతో కాల్‌షీట్లు దొరక్క కుంటుబడిందట, యిప్పుడు కాల్‌షీట్లు తీసుకుని పనిప్రారంభిద్దాం అనుకుం

టుంటే ఆ చిత్రంలో ఒక ముఖ్య పాత్రధారి నెల్లూరు కాంతారావు అస్తమించారు. పాపం—వాసంతికి అన్నీ కష్టాలే వచ్చాయి పరుసగా. గత సంవత్సరం చివరి భాగంలో మొదలైన యీ చిత్రం యీ సంపత్సరం చివరకు కూడా పూర్తి అవుతుందో లేదో! సాటి కళాకారులైనా సానుభూతి చూపించకపోతే ఆమె యింకా శ్రమదమాదులు పడక తప్పదు. నటీనటులు నటీనటులుగా వున్నంతవరకూ నిర్మాతల కష్టసుఖాలు తెలియవు. వారు నిర్మాతలైనప్పుడే నిర్మాతల గోడేమిటో తెలుస్తుంది. అగ్నిపరీక్ష విడుదలకు ముందు హీరో కృష్ణకూడా యిలా అనేకం భరించాడు. వాసంతికి అహంకారం అంటారు కొందరు. చాలా మంచిది అంటారు కొందరు. మనకైతే ఆమె మంచి చెడ్డలేమీ తెలియవు. ఆడపిల్ల గనుకా అందునా అందగత్తె గనుకా బాగుండా లనిపిస్తుంది. ఎందుకో!

శ్రీ చంద్రు మాష్టర్ కిలాడీ త్రెండ్

"ఖడ్గ వీర" నిర్మాత శ్రీ చంద్రు సూర్యనారాయణ రెండవ చిత్రంగా ఒక క్రైమ్ థ్రిల్లర్ మొదలు పెట్టి నెల కాలేదు—అప్పుడే దాదాపు సగం పూర్తి చేశాడు. నిజంగా మంచితనం వున్నంతలో ప్రిన్సిపుల్స్ కావలసిన సంస్కార సౌజన్యాలూ వున్న వాళ్ళు యిలా నిమ్మకు నీరెత్తినట్టు ఏ గోలా లేకుండా కమ్మగా సాధించుకు పోతూవుంటారు ఏ పనైనా. శ్రీ చంద్రు దురదృష్టం-ఖడ్గవీర నాటికి ఫోక్‌లోర్స్ మీద అసహ్యం కలిగింది జనానికి. ప్రజలనాడి గ్రహించాడు. మొన్నటిదాకా కృష్ణ యింక పనికిరాడన్న యిండస్ట్రీ పగ సాధిస్తా విజయంతో "నన్‌టు బీట్ హిమ్ యిన్ యాక్షన్ పిక్చర్స్" అంది. అది యధార్థం కూడా, అది ఎంతవరకూ వెళ్ళింది అంటే యాక్షన్ పిక్చరు కాకపోతే నేను పనికొస్తానా అని కృష్ణే సందేహ పడేంతవరకూ- తీర్దామనుకున్న స్వతం సెంటిమెంటల్ మానుకునేంతవరకూ వెళ్ళింది. ఇంక శ్రీ చంద్రులాటి నిర్మాతలు అతన్ని బుక్ చేయటంలో ఆశ్చర్య మేముంటుంది. అందులోనూ చంద్రుకీ కాగడా శర్మకీ కొన్ని పోలికలు వున్నాయి. అభిరుచులు వున్నాయి. కృష్ణతో విజయ నిర్మలనే కాంబినేషన్ వేశాడాయన శర్మ పాదాన్ని మనస్సులోకి తీసుకుని. పగ సాధిస్తాలాగ యీ చిత్రం కూడా బాగా వెడుతుంది అనిపిస్తోంది త్రెండ్ చూస్తే.

సాటి నిర్మాతల దుస్థితికి ఫిలిం పరిశ్రమ ఏమంటుంది?

బేంకాక్‌లో అరెస్టు అయిన జగత్కిలాడీలు జగజ్జెట్టీలు నిర్మాతలు యిప్పట్లో విడుదల అయి వచ్చే సూచనలు మృగ్యమయాయి. అక్కడ వారి దగ్గర నిజంగా చాలా దొంగ నోట్లు పట్టు బడ్డాయన్న మొదటి వార్త మళ్ళీ ప్రచారంలోకి వచ్చింది. అరెస్టు అయిన ముగ్గుర్నీ జామీన్‌మీద ఉదిలిపెట్టాలంటే ఒక్కొక్కరికి అయిదేసి లక్షల చొప్పున సెక్యూరిటీ కట్టాలి అంటోందిట ఆ ప్రభుత్వం. అక్కడ యిండియన్ 'ఎంబాసీ' హామీమీద వార్ని జైలులో నిర్బంధించక స్వేచ్ఛా నిర్బంధానికి అనుమతించిందట ఆ ప్రభుత్వం. పగలల్లా ఎక్కడైనా తిరగవచ్చుననీ ఏ పనైనా చేసుకోవచ్చుననీ సాయంత్రం మాత్రం పోలీస్ క్వార్టర్స్‌కు వెళ్ళి సంతకం చేసిరావాలనీ అలాగే చేస్తున్నారనీ మద్రాసుకు చేరిన వార్త. విచారణ బాధ్యతలు యిండియా గవర్నమెంటు తీసుకున్నా యిప్పుడున్న కేసుల ప్రకారం వారు యిండియాకు వచ్చినా చట్టంనుంచి తప్పించుకోవడం చాలా కష్టమని అంటున్నారు అభిజ్ఞులు. యిండియా గవర్నమెంటు బాధ్యతలు తీసుకోకపోతే అక్కడి ప్రభుత్వమే విచారణ జరిపి నేరం రుజువు అయితే అక్కడే శిక్షించవచ్చును కూడా. ఏది ఏమైనా వారు యిండియాకు రప్పించబడ్డం జరిగినా అది అంత తొందరగా మాత్రం కాదని వార్తలు. కాకపోతే మరేమిటి! రెండు చిత్రాలూ బాగా నడిచి కొన్ని లక్షలు లాభం వస్తే అనుభవించడానికి యోగ్యత కోల్పోయి ఏమిటీ అవస్థ? నిజంగా నేరస్థు లయితే అది వేరు సంగతి. కాని నేరస్థులౌనో కాదో తేల్చుకుని తమ సాటి నిర్మాతల్ని ఆపదనుంచి తప్పించడానికి ప్రయత్నించడం భారత ఫిలిం పరిశ్రమ ధర్మం కాదా!!

కాంబినేషన్

విలేఖరి : మీ భార్యా భర్త లిద్దరూ విడవకుండా ప్రతి పిక్చర్‌లో నటించటానికి కారణం?

తార : నిజ జీవితంలో సరదాలు తీరటం లేదు.

డబ్బు చాల్లేదు

స్నేహితుడు : ఏరా రాజూ? సినిమా తీస్తానని మద్రాసు పోయావుగా? అప్పుడే వచ్చేశావేం?

రాజు : మాంబళం చేరగానే మాంచి అమ్మాయిలు కనుపించారు. చిన్న తారల రేట్లు కూడా పెరిగి పోయాయి!

జి. యస్. కె. సాయిబాబా
అనకాపల్లి

విజయ వంతంగా నడుస్తున్న ఉత్తమ చిత్రం

బి.యన్. మూవీస్

పచ్చని సంసారం

సంగీతం: కోదండపాణి * ఫొటోగ్రఫి: యస్. వెంకటరత్నం W.I.C.A.



సనారా-ఖర్గపూర్

ప్ర: మంచి సెంటిమెంటు గల కథల్ని ఎన్నుకుని పక్కానైన స్క్రీన్ ప్లే అల్లుకుని తెలుగు జెండా మళ్ళా ఎగురవెయ్యాలి మన నిర్మాతలు ఏమంటారు?

జ: మంచి సెంటిమెంటూ ట్రీట్‌మెంటూ వున్న సబ్జక్ట్ కొన్ని యిటీవలే వచ్చి గోడకు గుద్దుకుని నేలకు ఒరిగాయి. పిల్లలకు విషమిచ్చి చచ్చే తల్లి యిప్పుడు కథానాయకి. నాయకుడు చస్తే నోరెత్తలేని వాజమ్మలు కార్మికులు. యీ రెండు పరిస్థితులూ ఆంధ్ర దేశానివి కావు. మరి మనుషులు మారాలి ఎంగుకు బాక్సాఫీసు బ్రద్దలు కొట్టినట్టు?...ఏమంటారు.

కె. ఎస్. రావు, రాజోలు.

ప్ర: ఎవరిని నమ్మాలి చూశారా?

జ: చూశాను. కడుపుబ్బ నవ్వుకున్నాను. తను నవ్వకుండా మన్ని నవ్వించాడు చంద్రబాబు. మన కలాటి హాస్యనటుడు లేనందుకు సిగ్గుపడదాం. పోతే-రాజశ్రీ సెక్సు (చక్కగా చీరలో) మనస్సును రగిలించింది. ఫరవాలేదు—పునర్యౌవనం ప్రమాదంగా పుంజుకుంది. తొడకొట్టి ఛాలంజీ చేస్తే జ్యోతిలక్ష్మి మంచినీళ్ళడక్కుండా నిష్క్రమించాలి మరి!

ప్ర: మీ పొగత్తలకు కాంచన ఉబ్బిపోయి వుండాలి. కంఠ పట్టిందా?

జ: లేదు. మరింత కరిగిపోయింది. నా రాతలు చదివాక ఆమెను ఒక్క క్షణం కూడా ఖాళీగా వుంచలేదు పెద్దలు. ఆ రాతలు చదివి రాజశ్రీ పరువం పెంచుకుంది. "ఏమంటావిప్పుడు?" అన్నట్టు ఒక్క గులుపు దులిపింది సోయగాల్ని "ఎవరిని నమ్మాలి" షోలో! దిష్టి తీసి పారేద్దామనుకున్నానుగాని నలుగురూ వున్నారని సిగ్గుపడ్డాను.

జె. జనన్మోహనరావు-గుంటూరు.

ప్ర: శ్రీ రామానాయుడు శంకరరెడ్డి శ్రీధరరావు రాజ్యం

"డైరెక్టరుగారూ! యీ చీర కట్టుకోమంటున్నారు. కట్టుకుంటాను. నాకేమీ అభ్యంతరం లేదు. కాని తొడలే కాకుండా యింకేం బయటపడ్డా నా బాధ్యతలేదు. ఆ తిట్లూ దీవెనలు సెన్సారువాళ్ళ కత్తెరలూ మీరే భరించాలి. ఆల్‌రెడీ నేను డిమాండ్‌లో వున్నాను. కొత్తగా నాకు ఒరిగేదేమీ లేదు యిందులో...."

ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు వగైరాలందరూ రామారావుతో కళాఖండాలు తీసి నాగేశ్వర్రావు వద్దకు వెళ్ళి బోల్తా కొట్టినవాళ్ళే. ఇప్పుడు నాగేశ్వర్రావు వద్దకు పోయిన విఠలాచార్య అంతకంటె గొప్పవాడా? వాళ్ళేం సాధించారు గనుక ఈయన సాధించడానికి?

జ: జయాపజయాలు దైవాధీనాలు. విఠలాచార్య ఏమంత గొప్పవాడని యిప్పుడు అడుగుతున్నారు మీరు. ఏమంత గొప్పవాడని ఆయన్ను నిన్న మొన్నటిదాకా అందలాలు ఎక్కించి 'హిట్' డైరెక్టరుగా వూరేగించారు మీ రందరూ. "అందకపోతే ద్రాక్ష పళ్ళు పులుపు"



"ప్రతి చిత్రంలోనూ హృదయం హృదయం అంటూ వుంటావు. ఎత్తులు తప్పితే అదేమీ ఉన్నట్టు కనబడ్డం లేదే?"

"మీరు నమ్మవలసిందీ ఆరాధించవలసిందీ ఆ ఎత్తు పల్లాల్ని మాత్రమే. హృదయంకోసం వెతికిన వాళ్ళంతా కొందరు యిటు కీల్పాక్‌లోనో అటువైజాగ్‌లోన్ హాస్పిటల్స్‌లో వున్నారిప్పుడు!........"

కాకూడదు బ్రదర్! నాగేశ్వరరావు రామారావు విఠలాచార్య ఎవరి లెవెల్స్‌లో వాళ్ళు గొప్ప వాళ్ళు. నిర్మాతలు చేసేది వ్యాపారం. సమయాన్ని బట్టి మనుషుల్ని మార్చుకుంటూ వుంటారు. వాళ్ళంతా నా వాళ్ళు అనుకున్నవాళ్ళదీ అనుకునేవాళ్ళదీ బుద్ధి తక్కువగాని నిర్మాతలది కాదు.

ప్ర: ఇప్పుడు చెత్త జానపద చిత్ర నిర్మాత విఠలాచార్య వెళ్ళిపోయినంత మాత్రాన రామారావుకు భయం లేదు....?

జ: అంత చెత్త జానపద చిత్ర నిర్మాత చిత్రాలు అన్నిటిలో రామారావు ఎందుకు నటించినట్టు! ఆయనకు మీకున్న మాత్రం బుర్ర లేకనే నటించారంటారా? ఇంక రామారావుకు భయంలేదు అన్నారు. ఆయనకు "భయం" అని ఎవరన్నారు మీతో!!

ఎస్. విజయ, పీలేరు.

ప్ర: ఒక చిత్రం తియ్యాలంటే ఎంత డబ్బు పెట్టుబడి పెట్టాలి? డిస్ట్రిబ్యూటరు ఎంత యిస్తాడు?

జ: ఈ రోజుల్లో రెండు లక్షలయినా మీరు పెట్టాలి. మరో రెండు రెండున్నర డిస్ట్రిబ్యూటరు యిస్తాడు. మీ దగ్గర మంచి సరుకువుంటే హోటల్స్‌కు సప్లై చేసి యింటి మనీ సంపాదించుకోగలిగితే ఎంతున్నా బాధలేదు. మొదలు పెట్టెయ్యొచ్చు. అయినప్పటికీ నష్టంవస్తే రాబట్టుకుందుకు మీరేదైనా ఆస్తి హామీయివ్వాలి. కొద్దోగొప్పో ఆస్తీ మంచి "సరుకూ" వుంటే యీ రోజుల్లో చిత్రాలు తియ్యడం ఏ మాత్రం కష్టం కాదు. అందరి సంగతీ కాదు లెండి నేను చెబుతుంటా!

ప్ర: నాకు నా ప్రియమైన సినీ తారను చేసుకోవాలని వుంది. అందుకు కావలసిన అర్హతలు?

జ: ఆవిడ యింటికొచ్చేదాకా యింట్లో వుండాలి. ఆవిడకోసం ఎవరేనావస్తే బయట వుండాలి. కావాలంటే కారు వాడుకోవచ్చు. వచ్చేటప్పుడు బుహారీకి వెళ్ళి మంచి తిండి తేవాలి. ఆ తర్వాత ఆవిడకు మీ మీద ఏ కించిత్తు జాలివున్నా అది మీ అదృష్టం. మీ "ప్రియమైనతార" విషయంలో నే యీ నా సమాధానం. ఆలోచించుకోండి.

ప్ర: నాకు డైరెక్షన్ నేర్చుకోవాలని వుంది. ఎక్కడ చేరను?

జ: కొత్తగా డైరెక్టర్లు అయిపోయిన వాళ్ళలో ఎవరి దగ్గరయినా చేరండి. అతి త్వరలో మీరు కూడా అంత వాళ్ళు కావచ్చు. కె. వి; బి. ఎన్; ప్రసాద్; ఆత్రేయ; మధుసూదనరావు; ప్రకాశరావు వగయిరాల దగ్గరకు మాత్రం పోకండి. పదేళ్ళుపడుతుంది, మీకు పట్లు తెలియడానికి!

పి. ఎమ్. రావు బి. ఎ, మచిలీపట్నం.

ప్ర: పద్మశ్రీ అక్కినేని మంచి కథావస్తువు గల చిత్రాల్లోనే నటిస్తారన్న ప్రతీతి "ఇద్దరమ్మాయిలు"తో పోయింది, ఏమంటారు?

జ: ఆయన పరువు పోగొట్టిన చిత్రాల్లో అది ఒకటి. అంతేగాని అది ఒకటే ఆయన నటించిన చెత్త చిత్రం కాదు. రేటు రెండు లక్షలు పెరిగేకొద్దీ మనిషి డబ్బుకు దాసుడయి పోతున్నాడు. యీ నాగేశ్వరరావు కీర్తి కండూతిగల ఆనాటి నాగేశ్వరరావు కాడనిపిస్తోంది నాకూ రానురాను. ఇప్పుడు డబ్బుతో కీర్తి కొనుక్కుంటున్నాడు—కళతో కాదు!

ప్ర: "ఇద్దరమ్మాయిలు" వంటి చెత్త చిత్రాలను ప్రశంసించే మన జర్నలిజం ఎక్కడుందంటారు?

జ: రెండు పచ్చ కాగితాల్లో! అవి చూసేటప్పటికి చెత్త చిత్రాల్లో కూడా "కళాఖండాలు" కనిపిస్తాయి మాకు!

బి. సుబ్రమణ్యం, విజయనగరం.

ప్ర: హీరో కృష్ణ అంటే నాకు అభిమానం. ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబివ్వడం లేదు. కారణం?

టక్కరి దొంగ చక్కని చుక్క
పగసాధిస్తా చిత్రాలకు
మీరిచ్చిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు

శుభాకాంక్షలు

వై. వి. రావు
రవిచిత్ర
మద్రాసు-**17**

ప్రఖ్యాత సినీ నటులు కె.జగ్గయ్యగారి
సింహగర్జనలతో, శరవేగంతో
వస్తున్న మహోజ్వల
సాంఘిక చిత్రం
శ్రీ గోపి ఆర్ట్స్ మూవీస్ సమర్పించు
అంబాళ్ ప్రొడక్షన్స్ వారి
పగ
విద్యాశ్రీ శివాజీగణేశన్
యస్.వి.యస్.సుబ్బయ్యా
నగేష్, బాలయ్యా
ముత్తురామన్, నంబియార్
అశోకన్, శివకుమార్
జానకి, లక్ష్మి మొ॥వారు
నటించిన
దర్శకత్వం: విజయన్ మాటలు: కొడాలి గోపాలరావు
కెమెరా: గోవిందరాజ్, పాండ్యన్., పాటలు శ్రీశ్రీ
సంగీతం బి.గోపాలం., ఎడిటర్: కందస్వామి
వివరాలకు: శ్రీ గోపి ఆర్ట్స్ మూవీస్... 33.మూసా సెట్ స్ట్రీట్.. T.నగర్-మద్రాసు-17.

"మరీ అలా గాలికి ఒదిలేస్తే యింకేం డిక్టేట్ చెయ్యగలను?"

"డిక్టేట్ చెయ్యడానికి మీకు సర్వాధికారాలూ వున్నాయి. కావాలంటే అది కూడా తీసేస్తాను........కాని ఆయనకు పని సంగతి కాస్త చూడాలి........"

జః ఇప్పుడతను మళ్ళీ బిజీలో పడ్డాడు. బిజీగావున్న ఆర్టిస్టుల్ని అభిమానించడంకన్న వెళ్ళిపోతున్న ఎక్స్‌ప్రెస్ బండికింద తలకాయి పెట్టడం మంచిది. అతను కాళీగా వున్న మూణ్నెల్లూ నన్ను పట్టుకుపోయి కూర్చోబెట్టుకునే వాడు. ఇప్పుడు నేను చూసి మూణ్నెల్లు అయింది!

ప్ర: కృష్ణ ఇప్పటికి ఎన్ని చిత్రాల్లో నటించారు? ఇప్పుడు ఎన్నిటిలో నటిస్తున్నారు? ఫ్యూచరు వుంటుందంటారా?

జః ఇప్పటికో 50 చిత్రాల్లో నటించాడు. ఇప్పుడొక పదిహేను వున్నాయి. మనం అంతా యిలాగే ఆశీర్వదిస్తే మరో 300 లో నటిస్తాడు. అన్నీ సవ్యంగా సాగితే మరో పాతికేళ్ళు మనకి "పని" చెప్పగలడు!

ప్ర: కృష్ణ రెండవ చిత్రం మొదలు పెట్టారా? ఎప్పుడు మొదలు పెడతారు?

జః "ఆరుద్ర-మద్రాసు-17" అడ్రస్‌కు వ్రాసి తెలుసుకోండి. ఇప్పుడక్కడ నిలయ విద్వాంసుణ్ణి నేను కాను. నాతో అతడికి పని అయిపోయింది!

ప్ర: తప్పులు ఉన్న యెడల క్షమించవలయును....?

జః ఎవరు? నేనా—కృష్ణా?

వి. మోహనరావు, కొత్తగూడెం.

ప్ర: శర్మగారూ! నాగేశ్వరరావు రామారావుల విషయంలో మీ నిష్పక్షపాత వైఖరి నన్నెంతో మురిపించింది. కాని కృష్ణ విషయంలో మీ పక్షపాత వైఖరి నన్నెంతో బాధ పెడుతోంది. ఇది మానెయ్యాలి మీరు. ఏమంటారు?

జః సెభాష్! నిజం చెప్పారు. తప్పకుండా మానేస్తున్నాను. ఆపదలో పడ్డ వాళ్ళని ఆదుకోవడం మనిషి అనేవాడికి లక్ష్యం. నా లక్ష్యం నెరవేరి పోయింది గనుక మీతో కలిసి మీ "షాటే" పాడతాను యింక. సరా?

కె. శ్యామ్, హైద్రాబాద్.

ప్ర! కాపీ సంగీతం ఖర్మ మన కింకా ఎన్నాళ్ళు?

జః కాపీ చిత్రాల ఖర్మ పోయేంతవరకూ!

ప్ర: తెలుగు చిత్రాలు అంతగా విదేశాలకు వెళ్ళకపోవడానికి కారణం?

జః విదేశ చిత్రాల్లోంచి మనం దొంగిలించిన సరుకు దొరికిపోతుందని భయం! జపాన్ వెళ్ళిన నిర్మాతలే తిరిగి రాలేకపోయారు. ప్రింట్లు పంపిస్తే ఏం జరుగుతుందో వూహించుకోలేరు!!

రంకిరెడ్డి రాము, తాడేపల్లి గూడెం.

ప్ర: విఠలాచార్యగారి జానపదాలు యింకలేవు గనుక రామారావులోని "మహానటుడు" యింక విజృంభిస్తాడనుకోవచ్చా?

జః రామారావు లేడుగనుక యిక విఠలాచార్య విజృంభించవచ్చు. యీ కొత్త కథ చాలా గొప్పగా వుంది!

ఎస్. ఆర్. అవధాని, తణుకు.

ప్ర: సుగుణ సుందరి కథలో దేవిక, ధనశ్రీ నటించారు. ఆయిద్దరికీ తేడా ఏమిటి? ఎందులో?

"ఆవిడ భర్తను డైవర్సు యిచ్చి పదిరోజులు అయింది. అప్పట్నుంచీ నా కిక్కడ రాత్రీ పగలూ ట్రాఫిక్ డ్యూటీ. క్యూలో నిలబడండి!"

“వేషం యిస్తానని పదినెల్లు చెప్పి చెప్పి చివరికి వీణ్ణి ప్రసాదించాడు ఆ పాడు డైరెక్టరు........”

“అదేం పెద్ద యిబ్బందిలే! అక్కకొడుకని చెప్పేయ్ ఎవరు అడిగినా. కాని యిలాటి పొరబాట్లు యింకెప్పుడూ జరక్కుండా చూసుకో—నీకు మంచి ఫ్యూచర్ వుంది.....”

జ: ముఖంలో కొన్ని షేడ్స్ తప్ప ఎక్కడా ఎందులోనూ అంతగా తేడా కనిపించ లేదు నాకు. పోతే రెండూ కూడా పదేళ్ళ క్రితం పాతావకాయే!

ప్ర: ధనశ్రీకి వివాహమైందా?

జ: కాలేదు. ఇప్పుడు చేసుకుంటుందని కూడా అనుకోను. నిర్మాతలూ చిత్రాలూ ఎక్కువిప్పుడు. ఆ వూపు తగ్గిన తర్వాత గాని యీ ప్రశ్న వెయ్యలేం. పోతే కాకినాడ మంజుల చేసుకోవచ్చు. లావులోనూ ఎత్తులోనూ తేడా ఏమీ వుండదు—రాగా పోగా కొంచెం నలుపు తప్ప. ట్రై చెయ్యండి!

ప్ర: కాకినాడ మంజుల కాకినాడ మంజుల అంటారు. ఎవరండీ ఆ అప్సరస?

జ: ఇప్పుడు చెప్పి కూడా ప్రయోజనం లేదింక. వి. మధుసూధనరావు చేతుల్లో కూడా పడింది. x జైపూజలో నటిస్తోంది కాబోలు—ప్రారంభోత్సవానికి వచ్చింది!

ప్ర: ....కాంచన అందాల్ని తెగ అభినందిస్తారు శర్మ గారూ-ఏముందామెలో?

జ: రంగు! అంగుళతగ్గ పొడుగు. నిక్కరువేసి చూడ దగ్గ తొడలు!—ధర్మదాత చూడలేదు? ఒకటికి పదిసార్లు చూసి మీరంతా శతదినోత్సవాలు జరిపించారుగా!

ప్ర: నా అభిమాన పత్రిక కాగడా. మరి కాగడా శర్మ అభిమాన పత్రిక ఏది?

జ: “హిందూ.” నెల్లూరు కాంతారావు చనిపోతే హీరో కాంతారావు వెళ్ళిపోయాడని ఫొటోతో సహా న్యూస్ వేసిన పత్రిక అదొక్కటే! జోక్స్ అంటే నాకెంతో యిష్టం.

ప్ర: బ్లిడ్జ్‌కీ, కాగడాకూ తేడా ఏమిటి?

జ: జ్యోతిలక్ష్మి తొడలకీ రాజశ్రీ తొడలకీ వున్నంత వుంది. ఎవరి పరిధిలో వాళ్ళు పాపులర్. ప్రభుత్వంలో వున్న వాళ్ళని కాకాపట్టి—సోషలిజం గురించి పేజీలు ఖరాబు చేసి బ్రతికే అలవాటు కాగడాకు లేదు. కరంజియాను కాగడా చదువుకోమని వ్రాశాట్ట ఒక మీలాటి అభిమాని!

ప్ర: పాపం-కామరాజనాడారు దురదృష్టవంతుడు. రాంగ్ ట్రాక్ త్రొక్కి పతన మయాడు. ఏమంటారు?

జ: నిజం. “అన్నాదురై చనిపోతే 30 లక్షలమంది జనం వచ్చారు. మంచి పేరూ పదవీ వుండగా కామరాజు కూడా ఆ పని చేసి వుండవలసింది. 50 లక్షలమంది చేరే వారు” అని విచారించాడు ఈ మధ్య ఒక కాంగ్రెస్‌వాది ఒక సభలో!

ప్ర: ఒక పత్రిక మళ్ళీ మీ మీద బూతుల రామాయణం వ్రాసింది. సహించి వూరకుంటారేం?

జ: నేను రాముణ్ణో—రావణాసురుణ్ణో ఏదయినా కావచ్చు. పేరులో వున్నాను గనుక వ్రాస్తూ వుంటారు వాళ్ళు. లెట్ హిమ్ కంటిన్యూయిట్!!

ఇ. టి. రామారావు, కావలి.

ప్ర: గత కాగడాలో జయసింహ (పాఠకుడు) విమర్శలో నాగేశ్వరరావు అభిమానులంతా కాగడాను ఏలుతున్నారని వ్రాశారు. దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారా?

జ: అలాగే అనుకోండి. కాదనడం దేనికి? రామారావు అభిమానులంతా నాగేశ్వరరావును ఏలడంలేదూ! రామారావు అభిమానుల పత్రికలకు నాగేశ్వరరావు ఆర్టికిల్స్ యిస్తాడు. ఆయన నిర్మాతలు ప్రకటనలు గుప్పిస్తారు. ఈ పరిశ్రమలో ఎవరికయినా సిగ్గూ బిడియమూ వుంటే మనకూ వుండాలి. ఒక్క మనకే మాత్రమే అవి వుండాలని వాంఛించే వాళ్ళు మన శ్రేయోభిలాషులు కారు!

ప్ర: తెలుగు సినిమా సంభాషణల రచయితల్లో మీకు నచ్చిన ఉత్తమ రచయిత ఎవరు?

జ: నిస్సందేహంగా నరసరాజు. రామారావు నటించిన చిట్టి చెల్లెలులో ఒకచోట "తారకరాముడు జగదభిరాముడు లోకాభిరాముడు మనరాముడు" అనిపించారు ఒక సీనులో పద్మనాభంచేత. అల్లాగే ఇద్దరమ్మాయిలులో ఒక అమ్మాయి హీరోని వుద్దేశించి "అచ్చు హీరో నాగేశ్వరరావు అంత అందంగా వున్నాడు" అంటుంది. పెద్ద హీరోల్ని యిలా పెద్దపట్టు పట్టడంలో తన తెలివి సమగ్రంగా ఉపయోగించుకోగల రచయితలు యిప్పుడు మనకు లేరు. పూర్వం ముళ్ళపూడి శైలి అలా వుండేది. యిప్పుడంత అవసరంలేదు గనుక మానేశాడు!

రంకిరెడ్డి రాము, తాడేపల్లి గూడెం.

ప్ర: చెల్లెలికోసం తర్వాత కృష్ణ చంద్రకళల టీము మళ్ళీ రాలేదేమండీ?

జ: ఆ చిత్రం హిట్ కాలేదు. అందుచేత ఆ కాంబినేషన్ లాభం లేదనుకున్నారు మన గుడ్డి నిర్మాతలు. ఆ యిద్దరితో యిప్పుడు మరో చిత్రం వస్తోంది. అది బాగా పోతే ఆ తర్వాత పదహారుగురు బుక్ చేస్తారు ఆ యిద్దర్నీ!

ప్ర: మాతా పిక్చర్స్‌లో హరనాధ్‌ను ఒదులుకున్నందుకు జమున ఎందుకు అలగడం?

జ: హీరోయిన్ గనుక—పలుకుబడి ఉపయోగించగలనని! కాని నిర్మాతలు కూడా ఆడవాళ్ళే కావడంతో ఆ అలక "ఎదురు" తిరిగింది!

ప్ర: ప్రసన్నరాణి రాణీ సర్కార్ మంజుల వీరిలో మీరు ఎవర్ని లైక్ చేస్తారు?

జ: ప్రసన్నరాణి మనతో కలవదు. ఆమె చిన్న తార అయినా తెచ్చిన నిర్మాతలు పెద్దవాళ్ళుగనుక ఆ గర్వం సహజం. రాణీ సర్కార్‌కు మన భాష తెలియదు. అందుచేత మన భావం అర్థం చేసుకోలేదు. ఇంక మంజుల సంగతి. మీ రడిగింది ఏ మంజుల? ఎం. జి. ఆర్. మంజుల గురించా? మా మంజుల గురించా!!

ప్ర: భావనారాయణగారి తదుపరి చిత్రం జానపదమా? సాంఘికమా?

జ: ఇంతవరకూ ఆయన సాంఘికాలు తీశాడని మీ రనగలిగితే సాంఘికమే. జానపదాలు అంటే జానపదమే. ఆయన ఏదో తీస్తాడు. తీసింది ఏమిటన్నది చూసి జడ్జి చేసుకోగల శక్తి మన కుండాలి అంతే!.

ప్ర: సినిమాలకు బలమైన కథ ముఖ్యం. ఇప్పుడొచ్చే సినిమాల్లో ఆ బలం లేక దెబ్బ తింటున్నాయి అన్నారు శ్రీమతి భానుమతి. మరి ఆవిడ తీసిన చిత్రాలలో బలమైన కథలు వుండే దెబ్బ తిన్నాయంటారా?



"యీ బొమ్మ ఏమిటో చెప్పగలవురా?"

"అదేమిటిసార్! రోజూ చూస్తున్నదేగా. సినిమాలో జ్యోతిలక్ష్మి తొడలమధ్య రేఖలు సార్........"

జ: తన చిత్రాలకు మాత్రం బలమైన కథలు అవసరం కావు—తన బలమే చాలు అనుకుందావిడ. ఆ నమ్మకం ఆవిడలో యికముందు కూడా పోదు. అందుకే ఆవిడ అంటే నా కెంతో యిష్టం. మరో గృహలక్ష్మి తీసినా మెచ్చుకుందుకు నేను సిద్ధంగా వున్నాను. అది చాలు ఆవిడకు. డబ్బు యీ వేళ రావచ్చు—రేపు పోవచ్చు. ఆ దృష్టిగాని అవసరంగాని ఆవిడకు లేవు. ఆవిడ చెప్పేదీ ఆలోచించేదీ ఎప్పుడూ యితర్ల గురించే!

ప్ర: మీరన్నా మీ పత్రికన్నా నాకు ఎంతో యిష్టం....?

జ: నిజంగా అంత అభిమానం నామీద మీకుంటే మీరు భానుమతి కథల్నీ ఆవిడ రచనల్నీ స్టేట్‌మెంట్స్‌నూ కూడా అభిమానించాలి. అలా అని మాట యివ్వండి. ఆ తర్వాత నేనూ మిమ్మల్ని అభిమానిస్తాను. ఆ అందా లంటే నా కెంతో యిది!!

ప్ర: బందరు సన్మాన సభలో రంగారావు "ప్రభుత్వ బిరుదులూ" అవీ తమకు అక్కర్లేదు అన్నారు. ఇస్తే తిరస్కరిస్తారా?

జ: రంగారావు మాట నిలకడగల మనిషి! తప్పకుండా తిప్పికొడతారని నా నమ్మకం!



"బేంకులు నేషనలైజ్ చేసేశారు. పూర్వంలాగ కావాలంటే వేలూ లక్షలూ పుట్టదింక మనకు."

"ఆ మాత్రం నాకు తెలియంది కాదు. వెంటనే ఒక రిక్షా కొనుక్కోండి. రిక్షాలమీద అప్పులివ్వమందిట ప్రధానమంత్రి, ఏమైనా నాకు ఎంతో కొంత డబ్బవసరం. అంతవరకూ యిక్కడకు రావద్దు........"

సి. వి. ప్రభాకర్రావు, జగత్యాల.

ప్ర: శర్మాజీ! అశ్వరాజ్ పక్షిరాజ్ వాళ్ళు యిప్పుడేం చేస్తున్నారు?

జ: ఎగిరిపోయారు!

బి. రంగారావు, పెదతుమ్మిడి.

ప్ర: కొందరు ఎ. ఎన్. ఆర్. అభిమానులు ఆయన్ని కలుసుకుందుకు ప్రయత్నించారు. ఆయన యింటర్వ్యూ యివ్వలేదు. అయినా వారు ధర్మదాత సంతోషాన్ని పురస్కరించుకుని హైద్రాబాద్ వెళ్ళారు. అక్కడా ఆయన దర్శనం దొరక్క తిరిగివచ్చి కోపంతో ఆయన గడ్డి బొమ్మచేసి ఊరేగించి దహనం చేశారు. ఎలావుంది?

జ: భేషుగ్గా వుంది. వెంటనే బోర్డుమీద "నాగేశ్వరరావు అభిమాన సంఘం" మార్చేసి "రామారావు అభిమాన సంఘం" అని వ్రాయించెయ్యమనండి. మద్రాసు రమ్మనండి. మా రామారావుకు అభిమానులంటే ప్రాణం. వెంటనే కనిపిస్తారు. అదీ గాకపోతే కృష్ణ అభిమాన సంఘమో శోభన్‌బాబు అభిమాన సంఘమో పెట్టుకుని మద్రాసు రమ్మనండి. మిగతావి నేను ఏర్పాటు చేస్తాను!!

ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం, పెదతుమ్మిడి.

ప్ర: పై దంతా నిజమేనని మేము హామీ యిస్తున్నాము....?

జ: అబద్ధమెలా అవుతుంది—పనిగట్టుకుని మీరు వ్రాసినప్పుడు! అయినా అదేం పని—గడ్డిబొమ్మ తగలెయ్యకపోతే ఆ డబ్బులు మాకు పంపించకూడదూ చందాగా! అక్కడే నాకు హీరోల అభిమానులంటే బాధ!!

కె. పి. భాస్కర్, బందరు.

ప్ర: ఎప్పటికప్పుడు మీరు పత్రిక ఆలస్యం కావడానికి ఏవో సాకులు చెబుతూనే వున్నారు. ఆలశ్యం కాకుండావచ్చేది ఎప్పుడు!

జ: క్షమించాలి—వెనకాల లక్షలూ కోట్లూ పెద్ద ప్రెస్సూ పెట్టుకుని శ్రీ నాగిరెడ్డిలా వ్యాపారం చేస్తున్నవాణ్ణి కాను నేను. సకాలానికి ఎజంట్లందరిడబ్బూ చేరకపోవచ్చు. ప్రెస్ ట్రబుల్ రావచ్చు. వర్కర్ల స్ట్రైయిక్ కావచ్చు. కాగితం దొరక్కపోవచ్చు—యిన్నిటిని అధిగమించి పత్రిక తేవాలి. అది నా బోటి వాళ్ళకు ఎంత కష్టమో ఆలోచించండి. కాగడా వచ్చాక ఎన్నో పత్రికలు పెద్దపెద్ద పెట్టుబళ్ళతో బ్రహ్మాండంగా వచ్చి నాలుగు సంచికల తర్వాత మంచినీళ్ళడగకుండా చచ్చిపోయాయి. ఇన్నాళ్ళుగా ఏ ఆర్థికస్థితీలేని—కాకా కోరకునే యిండస్ట్రీ ఆదరణలేని—నేను పత్రికను నడుపుకు వస్తున్నందుకే అభినందించాలి మీరు. ఒక్కటి హామీ. నాలుగురోజులు అటయినా యిటయినా సంపాదకుడు బ్రతికున్నంతవరకూ వచ్చే పత్రిక యిది అని నమ్మవచ్చు మీరు!

పి. వి. కొండయ్య, కడప.

ప్ర: "విఠలాచార్య ఒక డైరెక్టరేనా?" అని ప్రశ్నించారు మొన్నటి దాకా అక్కినేని అభిమానులు. యిప్పుడు అక్కినేని విఠలాచార్య చిత్రంలో నటిస్తున్నాడు. అభిమానులంతా ఏమంటారో?

జ: అభిమాను అందరూ గుడ్డివాళ్ళు. ఆ యిద్దరికీ (హీరోలకి) ఏవో వైరుధ్యాలు వున్నాయని పాపం వాళ్ళ నమ్మకం. అదే నిజమైతే కృష్ణకుమారికి నాగేశ్వరరావు తప్పకుండా వత్తాసు యిచ్చి వుండేవాడు. మేజర్ యిన్స్యూస్‌లో యిద్దరూ ఏది చేసినా కూడబలుక్కునే చేస్తారు. మధ్యలో విఠలాచార్యనో నన్నో ద్వేషిస్తూ వుండడం అభిమానులకు తగనిపని. విఠలాచార్యను మొన్నటి దాకా పైకి త్రోసిందీ మనమే. యిప్పుడు దిగలాగుతున్నదీ మనమే! ఎవరయినాసరే-సిగ్గుపడవలసిన విషయం!



"ఒకటి.... రెండు.... ఫర్వాలేదు యిద్దరు.... లేక ముగ్గురు వుండచ్చందిగా గవర్నమెంటు.... !"

ప్ర: మీ రెప్పుడైనా రామారావుగార్ని కలవడం జరిగిందా? ముఖ్యంగా యిటీవల?

జ: అవసరం లేనప్పుడు నేనుగా ఎవర్నీ కలవను. అవసరమైనప్పుడు తారలే నా కోసం వస్తూవుంటారు. ఆయన్ను నేను చూడలేదు.

ఎస్. సి. రంగనాధ, బందరు.

ప్ర: అక్కినేని నాస్తికుడా?

జ: అక్కినేనే కాదు—కరుణానిధి కూడా. దేవుడు లేడు అనుకోగలిగితే మనంకూడా పెంగుణ్ణి ఒదిలేసిన దాని కంటే స్పీడుగా ముందుకు పోగలం!

ప్ర: కృష్ణ తన చిత్రంలో రామ్మోహన్‌కి ఒక పాత్ర యిస్తానన్నాడు. కాని చివరికి తన తమ్ముడికి యిచ్చుకున్నాడు. కారణం?

జ: రామ్మోహన్ సంగతి నాకూ కృష్ణకూ కూడా బాగా తెలును. అందుకే భయపడి వుంటాడు!

ఎం. నారాయణరావు, పార్వతీపురం.

ప్ర: ప్రస్తుతం బేబీ పద్మిని ఏంచేస్తోంది?

జ: పరికిణీ కట్టి పైట వేసుకుంటోంది. నాగేశ్వరరావును తొడగొట్టి ఛాలంజీ చెయ్యబోతోంది నేడో రేపో—యీ లోగా యం. జి. ఆర్. అడ్డుపడకపోతే!

ప్ర: శర్మగారూ! మీ అభిమాన నటుడు ఎవరు?

జ: కృష్ణ. నటి విజయనిర్మల. ప్రతిభ పూర్తిగా తెర మీద మాత్రమే ప్రయోగించమని ఆ ఇద్దరికీ నా అభ్యర్థన!

సుంకర రామారావు, ఎలమంచిలి.

ప్ర: మీరు నిష్పక్షపాత వాది. కాని యిటీవల మారిపోతున్నారు (కృష్ణ విషయంలో) కారణం?

జ: పక్షపాతం కాదు-సానుభూతి. అతడిప్పుడు బాగున్నాడు గనుక మనకు శ్రమా చెడ్డ పేరూ వుండదు. ఇప్పుడు మనపట్ల పక్షపాతం చూపిస్తే అతడే చూపించాలి కాని చూపించడు. సినిమా వారికీ మనకీ అదే తేడా! ఏమంటారు?

ఎస్. ఆర్. మూర్తి, కాకినాడ.

ప్ర: ఆనాటి గ్లామర్ తార పుష్పవల్లి ఏమైపోయిందండి?

జ: కూతుర్ని (రేఖ) తారను చేసి హిందీమార్కెట్‌లో లక్షలార్జిస్తోంది. ఆమె తెరమీద ముద్దులకు కూడా ఒప్పుకుంది!!

యం. ఎస్. మూర్తి, కాకినాడ.

ప్ర: గిడుతూరి ఏం చేస్తున్నారు?

జ: ఏం చేశాడో మనకు నిజం తెలియదు గాని పనివాడు జయకృష్ణ గోల పెడుతున్నాడు. గిడుతూరికి దిక్కుతోచని పరిస్థితుల్లో ఆయనకు నల్లా వెంకట్రావు అనే నిర్మాతను పరిచయం చేసి జతపరిచాడట. ఆ జత కుదరగానే జయకృష్ణను బయటకు తోలాడట. జయకృష్ణ కివ్వదగిన వేషం రామ్మోహన్‌కు యిచ్చాడట!

అభిమాన ప్రేక్షకలోకానికి

మనఃపూర్వక శుభాకాంక్షలు

★

ఆదుర్తి సుబ్బారావు

బాబూ మూవీస్ - కంబైన్స్

మద్రాసు - **17**

మా కృతజ్ఞత

పద్మశ్రీ నటసామ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి చలనచిత్ర జీవిత రజతోత్సవ సందర్భంగా మేము విడుదల చేసిన **'ఆదర్శకుటుంబం'** ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా రాష్ట్రపతి **'రజిత పతకం'** బహుమతి పొందిన సందర్భంలో-ప్రభుత్వానికీ, ఈ చిత్ర విజయానికి తోడ్పడిన ప్రేక్షక మహాశయులకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అందరికీ మా జేజేలు.

ఇంతవరకు రాష్ట్రపతి బహుమతి పొందిన మా చిత్రాలు:

'భార్యా భర్తలు'	(రజిత పతకం)
'కులగోత్రాలు'	(యోగ్యతా పత్రం)
'మనుషులు-మమతలు'	(యోగ్యతా పత్రం)
'మనె అళియ' (కన్నడ)	(యోగ్యతా పత్రం)

ఇక ముందు కూడా మీ ఆదరాభిమానాలతో ఉత్తమ చిత్రాలు నిర్మిస్తామని సవినయంగా హామీ యిస్తున్నాం.

ఎ. వి. సుబ్బారావు

అధినేత

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్

మద్రాసు-17

నిప్పురవ్వలు

యిటీవల సెక్సు పత్రికలూ సెక్సు బుక్స్ విపరీతంగా వెలువడ్డాయి. మిగతా సారస్వతం అమ్మకాలు బాగా దెబ్బతిన్నాయి వీటి ముందు. యీ సెక్సు సారస్వతం దేశాన్ని ఎంతో ముందుకు నడిపింది. అక్కడక్కడ పెళ్ళికాని ఆడపిల్లలూ పెళ్ళయిన మగ వాళ్ళూ యివి చదవడంవల్ల గుడిసెమీద దెబ్బతీసి లేచిపోయినట్టుకూడా వార్తలు. దానాదీనా కొంతమంది బాధితులు ప్రభుత్వాలకు కంప్లైంట్లు యిచ్చివుంటారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు వివిధ ప్రాంతాల్లో షాపులమీద దాడిచేసి ఆ సాహిత్యం స్వాధీనం చేసుకుని అమ్మే వాళ్ళకి చట్టరీత్యా జరిమానాలు విధించింది. దాంతో లబోమన్నారు అమ్మకందారులు. సెక్సు పత్రికల ఉధృతం పూర్తిగా కాకపోయినా కొంత తగ్గినట్టే. చదువువచ్చిన వాళ్లే పత్రికలు చదువుకుంటారు. చదువుకున్న వాళ్ళు తొందరగా తప్పు చెయ్యలేరు. సంస్కారం అడ్డొస్తుంది. కానిప్రస్తుతం వస్తున్న మన సినిమాల్లో సెక్సు వల్లా క్రైమ్‌వల్లా ఎంతమంది చెడిపోతున్నారో ప్రభుత్వం గుర్తించడంలేదు. పచ్చి తొడలైనా టైట్ పాంటువేసిన తొడలైనా ఏవైనా ఒకటే విప్పదీసి విజృంభించి ప్రదర్శన జరిపినప్పుడు. ఇక్కడ అక్షరాస్యులేకాదు లక్షలాది నిరక్షరాస్యులు కూడా మానసికంగా చెడి తర్వాత సర్వత్రా చెడే అవకాశం వుంటుంది. యీ మధ్య ఒక తెలుగు చిత్రంలో జ్యోతిలక్ష్మి తన తొడల్ని విప్పదీసి మధ్యలో సంజ్ఞ చేస్తూ "స్వర్గం యిక్కడే. యిక్కడే" వుంది అంటుంది. దీనివల్ల ప్రజలు పాడవుతారనే సదుద్దేశంతోనూ దేశం పురోగమిస్తుందన్న దేశభక్తితోనే నిర్మాతలు తీశారా? సెన్సారువారు సెన్సారు చెయ్యకుండా ఒదిలారా? ప్రభుత్వంగాని పోలీసులుగాని కళ్ళు మూసుకొని వూరుకున్నారా? మరో తెలుగు చిత్రంలో యిదే ఆర్టిస్టు రతిరంగ రణరంగాన్ని మహోధృతంగా జర్కులతో సహా అభినయించింది. సంభాషణల పేరుతో పరమ బూతు విశృంఖలవిహారం చేస్తోంది. ఇవన్ని దేశానికి అవసరమనే ప్రభుత్వాలు అనుమతిస్తున్నాయా? లక్షలు ఖర్చుపెట్టి వ్యాపారం చేసేవాళ్లు ఎలాగైనా చేసుకోవచ్చు అనిపిస్తుంది దీనివల్ల. ఎటొచ్చీ యీ దిక్కుమాలిన దేశంలో దారిలేక వందలు ఖర్చుపెట్టి వ్యాపారం చేసుకునే వాళ్ళ తప్పులేనా దొరుకుతాయి? బడాతార పెద్ద బంగళాలో వ్యభిచరిస్తే-తప్ప త్రాగి తందనాలు ఆడితే ఆ చాయలకు వెళ్ళలేరు అధికారులు. కడుపు కక్కుర్తికి ప్రాణంకంటె ప్రాణంగా చూసుకునే మానాన్ని రెండు రూపాయలకు అమ్ముకోబోయిన ఆడపిల్ల అర్థాంతరంగాపట్టుబడిపోతుంది? ఏమిటినీతి! ఎక్కడుంది నీతి? మనం సాధిస్తున్న!సాధించనున్న సోషలిజంలో యీ పక్షపాతం కూడా ఒక ప్రగతేనా? బ్లాకుమనీ తీసుకునే దేశభక్తులు ప్రభుత్వ టాక్సు విధానాల్ని భరించలేక తీసుకుంటున్నా మంటారు. ప్రభుత్వం టాక్సులు కొంచెం సడలిస్తే నిజాయితీగా బ్రతుకు తామంటాడు. అలాగే యీ చిన్న పత్రికల వాళ్ళుకూడా మాకు కావలసిన ఆర్థిక వసతి ఏ కొంచెం ప్రభుత్వం కల్పించినా పవిత్రంగానే బ్రతుకుతాం దేశాన్నిముందుకు నడిపిస్తాం అంటే వినడానికి కూడా ఓపికలేదు సోషలిస్టు నాయకులకు! వాళ్ళ పట్ల సానుభూతిలేదు. ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలోనూ వ్యాపార ప్రకటనల్లోనూ బూతు అర్థం వచ్చే బొమ్మలెన్నివేసినా పట్టుకోరు. బొంబాయి వ్యభిచారాన్ని కలర్ ఫొటోల్లో వెయ్యచ్చు వాటిలో! కథల్లో రేఖా చిత్రాలుకూడా పనికిరావు చిన్న పత్రికల్లో! అదీ నేటి మనప్రగతి! మన నీతి!!

* * *

సెన్సారుబోర్డులో మాలతీ చందూర్ వంటి సంస్కారం గల సభ్యురాళ్ళు వున్నారు. నూటికి నూరుపాళ్ళూ యిలాటి సభ్యుల అవసరం ఎంతైనా వుంది వాటికి. కాని యిటువంటి మహిళామణులు సభ్యులుగావున్న సెన్సారు బోర్డు జ్యోతిలక్ష్మి తొడలు విప్పదీసి స్వర్గం చూపిస్తున్నప్పుడు ఏం చేశారు అన్నదే సమస్య! ఆ మధ్య నాగేశ్వరావు ఒక స్టేట్‌మెంటు యిచ్చాడు- దేశాన్ని పతనంచేసే సెక్సు ఘట్టాల్లో యిక నేను కనిపించనని. ఆయన స్టేట్‌మెంట్స్ ఆయనే మరచిపోతూ వుంటాడు. ధర్మదాతలో స్విమ్మింగ్ సీన్సులో కాంచన తొడలూ ఉబుకుతున్న వక్షోజాలు తను పదే పదేచూసి ప్రజలకి కూడా చూపించాడు. ఇద్దరమ్మాయిలులో టైట్ ఫాంట్‌లో బలంగా ఎదిగిన వాణిశ్రీ తొడలూ ఆ మధ్యలో కొలతలు కొల్చుకోండి అన్నట్టుగా రెచ్చగొట్టే మడతలూ బాగా చూపించారు. బట్ట విప్పుతేనే సెక్సు క్రింద లెక్కగా యిది సెక్సు కాదంటారేమో వీళ్ళు, నాగేశ్వర్రావు కుటుంబీకుడు. వయసొచ్చిన పిల్లలున్నవ్యక్తి. సంస్కారంలో ఎవరికీ తీసిపోడు. కాని అతడే



కళ్ళు బరువుగా వున్నాయి. అయినా కేసు అది కాదు. అసలు కేసు అవునో కాదో కూడా చెప్పలేం. హరనాథ్‌కి అలాంటి ఫ్రెండ్స్ సహజంగా వుంటారు, ఆ ఇన్‌స్పెక్టర్ ఫ్రెండ్ గోకిన రామారావు చౌదరి, అగ్నిపరీక్షలో ఒకే ఒక్క సీనుతో చాలామంది నిర్మాతల్ని అదరగొట్టాడు. పది చిత్రాలు సంపాదించాడు. ఆ వెనకాల వున్న జనం అరెస్టు చూడ్డానికి వచ్చిన వాళ్ళు కారు. "బస్తీ కిలాడీలు" షూటింగ్ చూడ్డానికి చేరిన వాళ్ళు!

వ్యాపారం కోసం తను చెప్పింది తనే మరచిపోయి నటిస్తున్నాడు. దేశాన్ని సెక్సు రాక్షసి ఎంతగా పతనం చేస్తోందో చెప్పడం కోసం సాటి నటులు తల వంచుకునేలా చెయ్యడం కోసం సుడి గుండాలు తీశాడు. అదంతా ఆయన ఆశయం అనుకుని జోహారు అన్నాం, తీరా చూస్తే పాతధోరణి మారలేదు. అంతా వ్యాపారం కోసమేనా? ఆశయాల్ని కూడా అణా పైసలకు అమ్ముకో గలిగిన వాళ్ళు సినిమావారు ఒక్కళ్ళే అని ఎవరైనా విమర్శిస్తే తప్పేమిటో!" పరిశ్రమ చెడిపోతోందా" అని ఆయన ఓ వ్యాసం వ్రాశాడు ఒకవోట. అవును చెడిపోతోంది. బుద్ధిమంతులు కూడా ప్రేక్షకుల బలహీనతల మీదే వ్యాపారం సాగిస్తున్నప్పుడు ఎలాబాగు పడుతుంది చెడిపోక. అయినా యీ పరిశ్రమకు మంచి భవిష్యత్తే వుంటుంది అని సిస్తోందట ఆయనకు. నిజమే! పరిశ్రమకు వుండవచ్చు. దేశం కోసం ఆలోచించే వాళ్ళెవరు గనుక! కనీసం మాలతీ చందూర్‌లాటి మహిళామణులైనా యిక ముందు ఒక కన్నువేసి

వుంచాలని కోరిక. సెన్సారు అయ్యర్ గారూ! యీ చిత్రాలు చూస్తున్న ప్రజలు మిమ్మల్ని గురించి ఏమనుకుంటున్నరో ఒక్కసారి బయటకు వెళ్ళి విని రండి!!

* * *

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో అక్కినేని అభిమాన సంఘాల వారు ఆయన నటించిన ఇద్దరు అమ్మాయిలు విడుదల సందర్భంగా ఆ చిత్రం విడుదల కాకముందే అది ఇంత గొప్ప చిత్రం అంత గొప్ప చిత్రం ఆయన అంత గొప్పవాడు యింత గొప్పవాడు అంటూ కరపత్రాలు వేసి పంచిపెట్టి కొన్ని కాగితాలను సగర్వంగా పత్రికలకు కూడా పంపించారు. వ్యక్తిమీద అభిమానం వుండవచ్చు. కాగడా శర్మకూ వుంది ఎనలేని అభిమానం. కాని యిలా చిత్రం విడుదల కాకముందే ప్రతి ఏవరేజి చిత్రానికీ డబ్బా కొట్టి నిజంకాబోలు అనుకునేలా ఆర్టిస్టును పతనం చెయ్యడం అభిమానులకు లక్ష్యం కారాదు. చిత్రం బాగుంటే ప్రశంసించాలి. బాగుండకపోతే మంచి చిత్రాలు రావడానికి దారి చూపించాలి. అంతేగాని ఆయనది గనుక వచ్చిన ప్రతి చిత్రానికీ డబ్బావాయిస్తూ కూర్చుంటే ఇక ఆయననుంచి మనకు దేవదాసులూ బాటసారులూ విప్రనారాయణలూ మరి రావు. ఇద్దరమ్మాయిలూ జై జవాన్‌లే వస్తాయి. ఆయనకు చెందిన గుంటూరు అభిమానులు యీ మధ్య ఆయనతో ఒక యింటర్వ్యూ జరిపి సారాంశాన్ని కాగడాకు పంపించారు. యీ సంచికలోనే వేశాం. అలా వుండాలి నిజమైన అభిమానం. మన అభిమానం ఎదుటి వ్యక్తికి అద్దంలా కనపడాలి. అంతేకాని గాఢాంధకారంలోకి త్రొయ్యరాదు. నాగేశ్వరరావు అభిమానులు యికముందు యిలా ప్రతి చెత్తచిత్రానికీ కరపత్రాలు వేసి పబ్లిసిటీ చేసి ఆయన అంతస్తును నాశనం చెయ్యరని ఆశిస్తున్నాము. అలా చేస్తే మనకింక సుడిగుండాలూ అవీ రావు, క్రమంగా ఆయన్నుంచి కూడా మనకు జ్యోతిలక్ష్మి తొడలలో వాణిశ్రీ తొడలో మాత్రమే మిగులుతాయి. చూస్తూనే వున్నాం—తన నటనమీద కాకుండా ఆడిపిల్లల గ్లామర్‌మీదా తొక్కుడు బిళ్ళాటలమీదా బ్రతికే హీరోల్ని కొందర్ని!

* * *

శ్రీదేవి చిత్రంలో హరనాథ్‌కు మంచి పేరు వచ్చింది, మంచిరివ్యూ వ్రాయలేననుకుని ఆ నిర్మాతలు కాగడాను ప్రెస్‌షోకి పిలవలేదు. ప్రజల రిపోర్టునుబట్టి తెలుస్తోంది హరనాథ్ గొప్పగా చేశాడని. అలాగే "ఎవరిని నమ్మాలి?" లోకూడా హరనాథ్ హుషారుగా చేశాడు. రాజశ్రీ పాంకాలతో పోటీ పడింది అతడి నటన. పూర్వపు మెకం ముఖం ఈ రెండు చిత్రాల్లోనూ కనబడలేదు సరిగదా "యిలా వుంటే యితణ్ణి ఎవరు జయించగలరు—మన ఖర్మ!" అనుకున్నారు అనేకమంది నిర్మాతలు. హరనాథ్ యిప్పుడు తెచ్చుకున్న యీ మంచి పేరు నిలబెట్టుకుని మరో మూడు నాలుగు చిత్రాల్లో వరుసగా యీ పేరే తెచ్చుకుంటే ప్రముఖ హీరోల జాబితాలోకి చేరగలడు అని యిప్పటికీ అనిపిస్తోంది. పరిశ్రమలో తాగని వాళ్లూ వ్యసనాలు లేని వాళ్ళూ చాలా తక్కువ. తను ఒకణ్ణి గురించే వీళ్ళంతా ఎందుకు చెప్పుకుంటారన్నదే ప్రశ్న? ఈ ప్రశ్న యిప్పటికైనా తనకు తానే వేసుకుంటే హరనాథ్‌కు మంచి దారి దొరుకుతుంది. దొరికింది నిలబడి బలపడుతుంది. బాగుంటే అందలాలు ఎక్కించి వూరేగిస్తుంది యీ పరిశ్రమ. పడిపోతే మరింత పరాభవం చేస్తుంది. గుర్తించి ముందడుగు వెయ్యాలి అతడు!

* * *

శారద మూడు ప్రముఖ హిందీ చిత్రాల్లో బుక్ అయింది. చిత్రానికి రెండున్నర లక్షలు తీసుకుంటోంది యిప్పుడు. తెలుగువాళ్ళ కింక దొరక్కపోవచ్చు. శారదను మళయాళ నిర్మాతలు ఆదరించారు. హిందీవాళ్ళు ఆకాశానికి లేపారు. ఇదంతా మనుషులు మారాలి హిందీ చిత్రం సాధించిన విజయం తిర్వాత పరిణామం. దానికి దర్శకులు శ్రీ మధుసూదనరావే. తెలుగు పిల్ల వహీదా రహమాన్‌కు తెలుగు పరిశ్రమలో నీళ్ళు పుట్టలేదు. హిందీలో 6 లక్షల తార అయింది. హిందీవాళ్ళకీ మనయాళీవాళ్ళకీ మంచి నటన కావాలి. అది ఎక్కడున్నా ప్రోత్సహిస్తారు వాళ్లు. పెద్దగా అందం ప్రధానం కాదు. తెలుగువాళ్ళకి అలా కాదు. ముందు తొడలు చూస్తారు. ఆ తర్వాత వక్షోజాలు. అన్నీ సవ్యంగా వున్నట్టు టెస్టులో తేలితే ఆ తర్వాత ఒక సంవత్సరంపాటు చిన్న వేషాలు యిస్తారు. ఆ తర్వాత హీరోయిన్‌గా పనికి రాదంటారు. వాణిశ్రీ శారద వహీదా రహిమాన్ వగైరాలు అలా అనిపించుకున్నవాళ్ళే. ఇప్పుడు రమాప్రభ విజయలలితలు అనిపించుకుంటున్నారు. యీ యిద్దరూ కూడా ఏ మలయాళీ చిత్రంలోనో హిందీ చిత్రంలోనో కథానాయకిగా పేరు తెచ్చుకుని తెలుగువాళ్ళకి కనిపించాలని అభ్యర్థన. ఇంకొకడు "ఛా" నంటే తప్ప ఒప్పుకునే అలవాటు అసలు మన రక్తంలోనే లేదు.

* * *

తెలుగు సినిమాల షూటింగులు చకచకా సాగుతున్నాయి. అనేక చిత్రాలు

కాకినాడ సూర్యనారాయణపురంలో కొన్ని యిళ్ళకు మనం వెడితే ఆ వాటాకీ యీ వాటాకీ మధ్య యిలాగే ఒట్టి గుడ్డ అడ్డం వుంటుంది. చప్పుళ్ళూ గలగలలూ సమానంగా పంచుకోవచ్చు. తారలు కాదగిన వాళ్ళెందరో కనిపిస్తూ వుంటారు అక్కడక్కడ ఆ కొంపల్లో. అందాల సుందరి గీతాంజలి గుడ్డ అడ్డంకట్టకుండా అంతశ్రమ ఎందుకు పడుతోందో "రైతే రాజు" చూస్తే చెప్పుకోగలరు మీరు!

పూర్తి అయి విడుదల కాబోతున్నాయి. శ్రీ పుల్లయ్యగారి అల్లుడే మేనల్లుడు ఆర్నెల్ల క్రితమే రెడీ అయింది. శ్రీ రామానాయుడు తన పేరు మరోసారి పెంచుకోవడంకోసం తీసిన 'ద్రోహి' విడుదలకు సిద్ధంగా వుంది. సుప్రజా పిక్చర్స్ కిలాడీ సింగన్న పూర్తి అవుతోంది. అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ పతాకంమీద శ్రీ మధుసూదనరావు నిర్మిస్తున్న కొత్త చిత్రం చకచకా సాగుతోంది. ఆదర్శ కుటుంబానికి రాష్ట్రపతి అవార్డు పొందిన శ్రీ అనుమోలు వెంకట సుబ్బారావు (పి. ఏ. పి.) తిరిగి ఒక మహోజ్వల చిత్రానికి సన్నాహాలు పూర్తి చేశారు. జగపతీవారి దసరా బుల్లోడు రంగుల్లో శ్రీ రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో తుది మెరుగుల్లో పడింది.

విఠల్ కంబైన్స్
మహోజ్వల సాంఘిక చిత్రం

బీదలపాట్లు

మీ అభిమాన తారాగణంతో

దర్శకత్వం
బి. విఠలాచార్య

నిర్మాత:
బి. వి. శ్రీనివాస్

ఉత్తమ చిత్రంగా ప్రశంసించబడుతూ
విజయఢంకా మ్రోగిస్తోంది



తిట్టకండి - నిజం చెబుతున్నా

"అభిమానం వెర్రి తలలు వేయరాదు"—శ్రీ వి. మధుసూధనరావుగారి సలహా. వెర్రి తలలు వేస్తే అందుకు ఫలితం అర్థరహితంగా మారుతుంది. అదే జరిగింది శ్రీ రామారావుగారి విషయంలో. చిత్రసీమలో అడుగుపెట్టిన కొంత కాలం వరకు గుర్తింపు ఉండేది కాదు. ఆ తరువాత బహు స్వల్పకాలంలోనే ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు ఎవరెస్టు శిఖరాల నధిరోహించాయ్. అభిమానులు రోజురోజుకీ అధిగమించసాగారు. సంఘాలుగా ఏర్పడ్డాయి. వాళ్ళు విధిగా పెట్టుకున్న కార్యక్రమాల్లో మొట్టమొదటిది శ్రీ యన్టీ ఆర్ ని పొగడ్డం. శ్రీ యన్టీ ఆర్ అసలు మొదణ్ణుంచీ జానపదాలు, ఫైటింగులు గల చౌకబారు చిత్రాల్లోనే నటించేవారు. అన్నీ ఇంచుమించుగా "మాస్" చిత్రాలే. కేవలం వినోదంకోసం చూడవలసినవేగానీ ఉత్తమ చిత్రాలు కావు. అప్పట్లో ఎన్నో చిత్రాలు ఘోర పరాజయం చెందాయి. అయినా అట్టే కీర్తి ఉండేది గాదు కనుక సరిపోయింది. శ్రీ యన్టీ ఆర్ గార్కి అభిమానుల పొగడ్తలు ఆరవ ప్రాణం. అలాగే గడిపారు కొన్నేళ్ళు. అలాగే నటించారు కొన్ని చిత్రాలు. ఆ పొగడ్తలే శ్రీ యన్టీ ఆర్ గార్ని చంద్రమండలం వరకూ తీసుకెళ్ళి యిక మావల్ల కాదు బాబూ అనీ అమాంతం జారవిడచాయి. దాని పర్యవసానమే శ్రీ యన్టీ ఆర్ గారి గడ్డి (?) బొమ్మ దహనం. "పొగడ్తలు మనిషి పతనానికి ముఖ్య కారణం." శ్రీ నాగేశ్వరరావుగారి అభిప్రాయం. ఇది నిప్పులాంటి నిజం.

కొందరు అభిమాన సంఘాలవారు గడ్డిబొమ్మ తగలెట్టిన సంఘం వార్ని దుయ్యబట్టారు. 'ఒక విజయం మనదే ఫెయిలయినంత మాత్రాన శ్రీ యన్టీ ఆర్ బొమ్మను దహనం చెయ్యడం సంస్కార హీనం అని.'

పిల్ల పిట్టలా వున్నా పట్టు తోడేలు పట్టు అన్నట్టుగా వుంది. ఆ కాస్త అడ్డమూ కూడా తీసేసినా యింగ్లీషు వాళ్ళకి అభ్యంతరం లేదు. ఆ సినిమాలు ఆడడానికి మన దేశంలో మనకీ అభ్యంతరం లేదు. కాని మనవాళ్లు యిలా కనిపిస్తేనే మన కత్తెరకు పని! మన కొక 'లా' విదేశచిత్రాలకు ఒక 'లా'! ఏమిటో మన కర్థం కాదు!

ప్రతి జీవికి సహనంగానీ ఆవేశంగానీ ఒక హద్దులో ఉండాలి. ఆ హద్దులు దాటిన వార్ని మనుషులుగా లెక్క చెయ్యక్కర్లేదు.

శ్రీ యన్టీ ఆర్‌గారి ఏ ఒక్కటో రెండో ఫెయిల్యూరు చిత్రాలకే ఆయన అభిమానులు (కొందరు) విముఖత చెంద లేదు. అలనాటి అడుగుజాడలు, డా॥ ఆనంద్, మంగళ సూత్రం, పిడుగు రాముడు, శకుంతల, బభ్రువాహన, అగ్గి భరాటా, అగ్గి వీరుడు, కదలడు-వదలడు (?), చిక్కడు-దొరకడు, ఆలీబాబా, లక్ష్మీకటాక్షం, భలే మాష్టారు, భలే తమ్ముడు, విజయం మనదే....హమ్మయ్య....యింకా తల్లా పెళ్ళామా?, నిలువు దోపిడీ, నేనే మొనగాణ్ణి, తిక్క శంక రయ్య, పరకట్నం, భాగ్య చక్రం, మరికొన్ని యిల్లాంటి (జయాపజయాల ప్రమేయం లేకుండా) చిత్రాలు చూసి, చూసి; విసిగి విసిగి; అవమాన భారంతో కృంగి కృంగి, తల నొప్పితో బాధపడి ఈనాడు ఈ దుష్కార్యానికి తలపడ్డారంటే "కాదు. అబద్ధం"అని ఒక్కరైనా కనీసం ఒక్కరైనా చెప్ప గలరా రామారావు అభిమానులు తప్ప. (పైనుదహరించిన రామారావు చెత్తచిత్రాలను దుయ్యబడుతూంటే,"ఆఁ! నాగేశ్వ రావుకి మాత్రం ఫెయిల్యూరు చిత్రాలులేవా?"అని దండకం మొదలెట్టవచ్చు కొందరు. ఉన్నాయి. చాలా ఉన్నాయి. ఏఁవ యినా నటించిన చిత్రాల సంఖ్య తక్కువగా బట్టి,ఫెయిల్యూర్స్ కూడ తక్కువే మరి. వాటి నిక్కడ వ్రాయడం అసం దర్భంగా, అసంబద్ధంగా ఉంటుంది. శ్రీ నాగేశ్వరరావుగారి ప్రమేయం యిక్కడకు తీసుకురావడం అనవసరం అనిపి స్తుంది నాకు. అయినా తరువాతి సంచికలో, దీన్ని చదివాక ఎవరో ఒకరు రాయకపోరూ! నే చూడకపోనూ! అందుకే నే నిప్పుడు రాయను) ఎవడ్రా వీడు "రామారావు అభి 'మాన్లు' అంటున్నాడు కొంపదీసి వీడు నాగేశ్వరరావు ఫేవరెట్టేమో అనుకోకండి!

ఆయన నటించిన కొన్ని చిత్రాలని అంటే, సీతారామ కళ్యాణం మొదల్కొని మొన్నటి శ్రీ క్రిష్ణావతారం వరకూ, రామ, రావణ, కృష్ణ, ఇంద్రజిత్ దుర్యోధన పాత్రలందు

శివతాండవంలాటి సెక్సు తాండవం, ఎటు పడితే అటు వంగే ఎముకల్లేని కండలు, ఒక చిత్రంలో లావుగానూ మరో చిత్రంలో పల్చగానూ కనుపించే మిష్టరీ తొడలు! అదే దోవూరులో జ్యోతిలక్ష్మి తొడల అభిమాన సంఘం కూడా నెలకొల్పారట కొందరు బుద్ధిమంతులు! యీ ప్రళయ తాండవం "రౌడీ రాణి"లో చూస్తారు మీరు.



అదీ స్టార్టింగ్! అక్కణ్ణుంచి ఎటు దూకుతుందో ఏం చేస్తుందో చెప్పలేం. పై రెండూ కింద రెండూ ఆవిడ ఆయుధాలు. పైన రెండు కుదుపులూ కిందనాలుగు జర్కులూ చాలు థియేటర్లు పాడవడానికీ - కాలు జారడానికీ! "రౌడీ రాణి"లో తొడల పద్మశ్రీ జ్యోతిలక్ష్మి!

వారి నటన్ని శ్రీ రామారావు అభిమానుల కన్న నేనే ఎక్కువ పొగుడుతాను. అటువంటి అనితర సాధ్యమైన పాత్రలను ధరించి 'అభినవక్రిష్ణ' అనిపించుకుని, అశేష ఆంధ్ర ప్రజానీకాన్నీ ఒక్కసారి పురాణ లోకాల్లో విహరింప జేసి, మైమరపించిన శ్రీ రామారావు 'బొమ్మరి' వేషాలు వేస్తూంటే ఆయన అభిమానులకన్నా ఏ అభిమానినీ కాని నేనే ఎక్కువగా విచారిస్తాను. ఈ పాటికే ఇది చదివిన చాలా మంది నన్ను నోటికొచ్చినట్లు తిట్టుకొనుంటారు. అయినా నన్నపార్థం చేసుకోకుండా మిగిలింది కూడా సావధానంగా చదువుతారనుకుంటాను.

నే చెప్పొచ్చేదేమంటే ఈ నాడు 'బొమ్మలు తగల బెట్టడం' వరకూ రానిచ్చింది శ్రీ రామారావు కాదు. ఆయన అభిమానులే (సారీ! నేనూ అభిమానినే). ఆయన మొదట్లో నటించిన కొన్ని చెత్త చిత్రాలని (ఇప్పుడు వస్తున్నంత చెత్తవి కావు లెండి అప్పటివి). పొగిడి ఆహా! ఓహో! అని శ్రీ రామారావుగారికి మద్దతిచ్చారు. ఇది శ్రీ రామారావుగారి మీదిమంచి బలమైన టానిక్కులా పన్చేసి, ఒక విధమయిన బలాన్ని (?) చేకూర్చాయి. 'నాకూ ఆంధ్రదేశంలో అభిమానులున్నారు. నే నే చిత్రంలో నటించినా చూస్తారు' అన్న అభిప్రాయాని కొచ్చి కేవలం డబ్బుకోసం, చిత్రాల సంఖ్యకోసం నటించడం మొదలు పెట్టారు. మరీ చెత్త చిత్రాలు రావడం ఇంచుమించుగా 1965 నుంచి మొదలైంది. అయినా అభిమానుల కేమీ అనిపించలేదు. మీదు మిక్కిలి 'చాలా బాగున్నాయి' అన్నారు. కేవలం వినోదం, స్టంటు ఉన్న చిత్రాలు ఆదరించడం మొదలు పెట్టారు. కొందరు నిర్మాతలు ఉత్తమ కథా చిత్రాలని తీసి మోసపోయారు,సినిమా కళే. కళ కోసం కొంత నష్టాన్ని భరించినా ఫర్వాలేదు. కానీ మొదలుకే మోసం వస్తే....? అదే జరిగింది. దాని పర్యవసానంగానే ఉమ్మడి కుటుంబం, తల్లా పెళ్లామా? ఆడినంత విజయవంతంగా 'శ్రీ కృష్ణావతారం, పరకట్నం ఏకవీర, చిట్టి చెల్లెలు, ఆడలేకపోయాయి, ఆడలేకపోతున్నాయి.

శ్రీ రామారావుగార్ని కారణం అడిగితే, నేను 'నిర్మాతలకి చను విస్తాను. అందుకే వాళ్ళు నన్నాడిస్తారు' అని తప్పుకుంటారు. శ్రీ రామారావుగారి అభిమానులు (గొప్పకోసం) బీదలకు అన్నదానం చేయడం, ఊదొత్తులు వెలిగించి కొబ్బరి కాయలు పంచడం, దండలు నేయడం మొ॥న కార్యక్రమాలు మాని చెత్త చిత్రాల్లో నటించవద్దు. మేం చూడం. మాకు మంచి చిత్రాలు కావాలి' అని 'ఘెరావో' చెయ్యకూడదా? అభిమానులను గౌరవించే శ్రీ రామారావుగారు వాళ్ళ మాటల్ని

పాలించలేరా? అయినా వాళ్ళు అలా చెయ్యలేరు. చెయ్యరు అదే వాళ్ళ బలహీనత. 'పసిపాప మన్ను తింటుంటే మంద లించకుండా నవ్వుతూ మా బాబే! మా నాన్నే! అంటే ఆ పాప బాగుపడుతుందా? తెలిసో తెలియకో చేసిన తప్పుల్ని నటించిన చిత్రాల్ని విమర్శించాలి, సరిదిద్దాలి. అవి అసలైన అభిమానుల కార్యక్రమాలు. అంతేగానీ మొదట్లో మద్దతిచ్చి ఈ నాడు బొమ్మలు తగల పెట్టడం ఎంత హీనమైన పని? ఎవరిచ్చారు వీళ్ళకీ అధికారం?

ఒక అభిమాని కాదు....కాదు....దురభిమాని లక్ష్మీ కటాక్షం, ఆలీబాబా చిత్రాలకి నష్టాలు రాలేదు. లాభాలే వచ్చాయి అని సమర్థించారు. ఎందుకంత కనీసపు గొప్ప తనాన్ని పొగుడు కోవాలి. నాలుగైదు వారాలకే పరిమితమైన ఈ చిత్రాలని లవకుశ, నర్తనశాల, ఆత్మబంధువు, రాము మొదలయిన చిత్రాలతో పోల్చుకుని పొగుడుతారా?

ఇప్పటికైనా మించిపోయిందిలేదు. సద్విమర్శలు చేయండి. 'చెత్తచిత్రాలు మాకొద్దు' అనండి. అసలు చెత్తచిత్రాలు చూడ కండి. అవి పైలయితే బాధపడకండి. ఆంధ్ర చలన చిత్ర సీమకున్నవి రెండే రెండు మణిపూసల్లో ఏ ఒక్కదాని విలువా తగ్గనీయకండి. "తెలంగాణా నాది, రాయల్సీమనాది" అను కునేవారు "అన్నీ కలిసిన తెలుగుజాతి మనదే....మనదే" అన్నది గుర్తించండి. మన తెలుగు చిత్రసీమ మరే యితర చిత్ర సీమకూ తీసిపోయింది కాదని నిరూపించండి. పేడ ముద్దలుకొట్టి పోష్టర్లు చించి ఒకరి నొకరు తిట్టుకుంటూ కొట్టుకుంటూ వ్యవహరించకండి. (ఇది అందరు దురభిమాను లకీ వర్తిస్తుంది కానీ ఏ ఒక్క పక్షం వారినో ఉద్దేశించింది కాదు.) "ఆహా! ఆ నటుడి అభిమానులు ఎంత మంచి వాళ్ళు. ఈ నటుడి అభిమానులు మూర్ఖులు" అని ఏ ఒక్క అభిమానులూ అనిపించుకోవద్దు. అందరూ అభి మానులే. అందరివీ అభిమానాలే. అభిమానింపబడే వాళ్ళి ద్దరూ గొప్పనటులే. ఇద్దరూ ఆంధ్రులే. ఇద్దరూ మనవాళ్లే. రెండూ మనకళ్లే. మనవేళ్ళతో మనకళ్ళనే పొడుచుకోవద్దు.

దీన్ని శ్రీ రామారావు అభిమానులు, శ్రీ నాగేశ్వర్రావు అభిమానులు, ఇద్దరూ సహృదయంతో స్వీకరించి, ఇప్పటి కైనా అవివేకాన్ని పోగొట్టుకుని, ఇద్దరూ ఒకటే అనే భావాన్ని పెంపొందింప జేసుకుంటారనీ, నన్ను ఏ ఒక్క నటుడి అభిమానిగానో జమకట్టి దూషించవద్దనీ, మంచిని గ్రహించి ఆ ప్రకారంగా వ్యవహరిస్తారనీ, ఆశతో ముగిస్తాను.

మండలీక వెంకటరమణమూర్తి,
విశాఖపట్నం-4.

తొడలు కనిపించక్కర్లేదు. వెడల్పు తెలుస్తోంది, చాలు! ముఖంలో విషాదం తాండవిస్తున్నా పైట చాటు పసిడి విగ్గులు పైకి పొంగుతూనే వున్నాయి. అదే మళయాళీలలో ప్రత్యేకత!

చర్చావేదిక

కృష్ణ పరిస్థితి

ఈమధ్య వచ్చిన క్రిష్ణ చిత్రాలు చూసిన తరువాత అతను కొంచెము బాగుపడుతున్నాడనక తప్పదు. 'పచ్చని సంసారం'లో అతని నటన చాలా బాగుంది. 'అఖండుడు'లో అతని పాత్ర చిన్నదైనా చాలా జాగ్రత్తగా పోషించాడు. ఆ చిత్రంలో 'యముని పాత్ర' అతని నటనకు హైలైటు. చాలా బాగా ఆ పాత్రను పోషించాడు.

ఆ మధ్య వచ్చిన కొన్ని చిత్రాలు వరసగా దెబ్బతిన్నడానికి అతను కారణము కాకపోయినా, అతను ఆ యా చిత్రాలలో Hero గాబట్టి అతనిని నిందించారు. ప్రజలు ఒక చిత్రం విజయానికిగాని, అపజయానికిగాని Hero యే కారణ మనుకొంటున్నారు. అతను డైలాగులు కొంచెము స్పీడ్ గా డెలివర్ చేస్తే బాగుంటుంది.

రాబోయే చిత్రాలు అతనికి మరింత పేరు తెస్తాయని ఆసిద్దాం!

వాణీ ప్రసాద్, పెద్దాపురం.

శ్రీ తమ్మారెడ్డి ప్రసంగం

'ధర్మదాత' చిత్రం ఆశించిన దానికంటె ఎక్కువ విజయం సాధించి, 11 కేంద్రాలలో శతదినోత్సవం చేయించుకుంది. చాలా సంతోషం. ఈ శుభ సమయంలో ఆ చిత్ర విజయానికి కారకులైన నిర్మాతలను, దర్శకుని, నటీ నటులను, సాంకేతిక నిపుణులను, ప్రేక్షకులను, అందరికంటె ముఖ్యంగా అభిమాన సంఘాలనూ అభినందించకుండా ఉండలేను.

ఈ సందర్భంగా హైదరాబాదు శాంతి థియేటర్లో జరిగిన సభలో నిర్మాత శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తిగారు ఉపన్యసిస్తూ 'నేను తీసే సినిమాలు నా పిల్లలు, నా అక్కా చెల్లెళ్లు నిరభ్యంతరంగా చివరివరకూ చూడగలిగేదిగా ఉండాలి. అసభ్యతకు ఆస్కారం ఉండకూడదు, నేను తీసిన సినిమాలలో అసభ్యత ఉండకూడదని నా నియమం' అన్నారట. (4-9-70 వ తేదీ ఆంధ్రజ్యోతి వీక్లీ-60 వ పేజీ) వారి సంస్కారానికి నేను హర్షిస్తున్నాను. కాని అటువంటి కృష్ణమూర్తిగారు తమ 'ధర్మదాత'లో కాంచనకు టైట్ నిక్కరూ, బేతింగుడ్రెస్సూ ఎందుకు ఉపయోగించినట్టు? వివిధ వ్యక్తులకు వివిధ రకాలైన అభిప్రాయాలు ఉంటాయి. తమ్మారెడ్డి కృష్ణమూర్తిగారి దృష్టిలో అది అసభ్యత కాదేమో! అది అసభ్యత కాని పక్షంలో, మరి అసభ్యత అంటూ వేరే ఏముంటుంది?

ఏ రంగంలోనికైనా సరే ప్రతి వ్యక్తీ కొన్ని ఆశయాలతో దిగుతాడు. కాని రంగంలో దిగిన తర్వాత వ్యాపారికంగా, సంఘం కోసం తన ఆశయాలను మరుగు పరచుకోవలసిన అగత్యం ఏర్పడుతుంది. ఆశయాలకూ, అవకాశాలకూ అవనికీ ఆకాశానికీ మధ్య ఉన్నంత అంతరం-ఆశయ నిర్వహణలో అనేక అవరోధాలు ఏర్పడుతాయి, ఈ అవరోధాలు సినీ పరిశ్రమలో మరీను. అయినా ఈ అవరోధాలను అధిగమించి, తన ఆశయాలను ఆసరాగా చేసికొని, గమ్యానికి చేరగలిగినవాడే విజయుడు. ఒకవేళ అంత సాహసం లేకపోతే అవకాశాలు వచ్చేవరకూ ఎదురు చూడాలి. అలా ఎదురుచూసి, ఏనాటికైనా ఆ అవకాశాలను చేజిక్కించుకొని, తన ఆశయాలను ఆచరణలోపెట్టి, ఆనాడు పదిమందిలోనూ గర్వంగా కాలరెత్తుకు చెప్పుకోవచ్చు. కాని ఆచరణలో పెట్టని, పెట్టలేని ఆశయాలను పదిమందితోను చెప్పుకోవటం ఏ వ్యక్తికైనా భావ్యం కాదు.

కె. వివేకానందరెడ్డి, కొండుదురు.

పాఠకునికి పాఠకుని జవాబు

సెప్టంబరు సంచికలో 'జయసింహ' గారు వ్రాసింది చదివి చాలా బాధపడ్డాను. 'లక్ష్మీ కటాక్షం', 'విజయం మనదే', రామారావుకు చెడ్డ పేరు తెచ్చాయా. రహస్యం, వసంతసేన నాగేశ్వరరావుకు కిరీటం పెట్టాయా అని హెడ్డింగ్ లో వేసారు. ఈ చిత్రాలవల్ల "రామారావుకు" "నాగేశ్వరరావుకు" మంచిపేరు రాలేదని ప్రతి ప్రేక్షకునికి తెలుసు. 'విజయం మనదే' చిత్రంవల్ల రామారావుకు చెడ్డపేరు వచ్చినదని ఎంతోమంది కాగడాకు ఉత్తరాలు రాసారు. ఇది నిజం కాదని కాగడాను పక్షపాత పత్రికగా 'జయసింహ'గారు అనడం అంతబాగాలేదు. రామారావులో లోపాలు ప్రచురిస్తే నాగేశ్వరరావు అభిమానులు శర్మగారికి "ముడుపు" చెల్లించలేదు, నాగేశ్వరరావును విమర్శిస్తే రామారావు అభిమానులు శర్మగారికి "ముడుపు" చెల్లించలేదు. నిజాన్ని

పోటీకి సిద్ధంగా వున్న పొట్టేలులా అతి సులువైన దుస్తుల్లో సిద్ధంగా వుంది వాణిశ్రీ. వెనకనుంచి ప్రారంభించాడు నాగేశ్వర్రావు. "లా" చెయ్యొచ్చా చెయ్యకూడదా అన్నది తేల్చుకుందుకు ముందు అనేక టెస్టులు చేస్తాడు ఆయన. ఏమైనా మచ్చలేని వాణిశ్రీముందు నాగేశ్వర్రావే తల వంచక తప్పదు. "దసరాబుల్లోడు" చిత్రంలో ఒక సీను.

బయట పెడుతున్నవారిని పక్షపాత బుద్ధి వారని అనడం అంత మంచిదిగాదు. రామారావు ప్రపంచ మహా నటుడయితే శర్మగారికి వచ్చిన లాభమేమీలేదు. నాగేశ్వరరావు ప్రపంచమహానటుడుకాకపోతే శర్మగారికి వచ్చిన నష్టమేమీలేదు. ఎవరికి వారు తీసిపోని నటులని ప్రేక్షకులకందరికీ తెలుసు. కాగడాశర్మగారు ఏనాటికీ నాగేశ్వరరావు పార్టీగాని, రామారావు పార్టీగాని కాదని, కాలేదని తెలుసుకోవాలి. వారిలోవున్న మంచి, చెడులను బయట పెట్టడము పత్రిక ముఖ్య లక్ష్యమని జయసింహగారు తెలుసుకోవాలి. ఒకరిని పొగడడము, ఇంకొకరిని తెగడడము, (కృష్ణ విషయములో తప్ప) అందరిని విమర్శించే పత్రిక కాగడా అని అందరు తెలుసుకుంటారని ఆశిస్తూ ఒక కాగడా అభిమాని....

వై. ఆనందరెడ్డి, కడప.

ప్రముఖ దర్శకుల చెత్త చిత్రాలు

మనకున్న దర్శకుల్లో వుత్తమమైన దర్శకులు కొద్దిమందే. వారిలో సి. ఎస్. రావ్ కమలాకర కామేశ్వరరావుగార్లు. సి. ఎస్. రావ్ దర్శకత్వంలో విడుదలైన "లవకుశ", "బంగారు గాజులు" "గోవుల గోపన్న" వంటి వుత్తమ చిత్రాల నెన్నిటినో ప్రేక్షకులుచూచారు. కాని ఈమధ్య విడుదలైన "మళ్ళీపెళ్లి", "పెత్తందార్లు", "మారిన మనిషి" చిత్రాలు ఆయన దర్శకత్వము వహించినవే. "మళ్ళీపెళ్ళి" చిత్రంవల్ల క్రిష్ణకు ఎంత చెడ్డపేరు వచ్చినదో ప్రేక్షకులే నిర్ణయించారు. "పెత్తందార్లు" చిత్రం బలవంతాన నూరు రోజులు ఆడించారు. "మారిన మనిషి" చిత్రం 50 రోజులు ఆడేది కష్టమంటే అతిశయోక్తికాదు. ఈచిత్రంవల్ల నిర్మాతలు మారిపోయారు.

"లవకుశ" "బంగారు గాజులు" వంటి వుత్తమ చిత్రాలకు దర్శకత్వము వహించిన సి. ఎస్. రావ్‌గారు ఇకనుంచి "మళ్ళీపెళ్ళి" లాంటి చెత్త చిత్రాలకు దర్శకత్వము వహించరని ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

పౌరాణిక చిత్రాలకు సాటిలేని దర్శకులుగా పేరుపొందిన "కె. కామేశ్వర రావు"గారు ఎన్నో విజయవంతమైన పౌరాణిక చిత్రాలకు దర్శకత్వము నిర్వహించారు. ఈ మధ్య ఆయన దర్శకత్వంలో విడుదలైన ఒక సాంఘిక చిత్రము ఎంత అవమానాలు పాల యిందో ప్రేక్షకుల కందరికీ తెలుసు. ఆ చిత్రమే "మాయని మమత." ఈ చిత్రం కమలాకర కామేశ్వరరావు గారికి మాయని మచ్చ తెచ్చింది. ఈ చిత్రాన్ని 'రామారావు' జన్మ దినాన విడుదల చేయాలని నిర్మాతలు సంకల్పించారు. కాని కొన్ని అవాంతరాల వల్ల చిత్రం విడుదల వాయిదా పడింది. తరువాత హటాత్తుగా ఆగస్టు 14 న చిత్రాన్ని విడుదల చేసారు. పెద్ద తారాగణము పెద్ద దర్శకుడు వుండికూడా ఆ చిత్రము దెబ్బ తిన్నది. ఇకనుంచి "మాయని మమత" లాంటి చెత్త చిత్రాలకు కమలాకర కామేశ్వరరావులాంటి పేరు ప్రఖ్యాతులు గల దర్శకులు దర్శకత్వము వహించిరని ఆశిస్తున్నాను.

వై. ఆనందరెడ్డి, కడప.

పాపం-జానకి ఎంత గడుసుదో అంత వెర్రిది! లేకపోతే విజయనిర్మలకు పాఠాలు చెప్పాలా! పరువంలో విజయనిర్మల పసిదే అయినా అనుభవాల్లో నటిగా జానక్కేమీ తీసిపోదు. "రెండు కుటుంబాల కథ"లో వీళ్ళ కథ ఏమిటో తెలుసుకోవచ్చు ప్రేక్షకులు!

అభిమాన ప్రేక్షకలోకానికి

దీపావళి శుభాకాంక్షలు

★

అన్నపూర్ణా పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్

★

నిర్మాత:

శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు

హైదరాబాద్-4 ★ మద్రాసు-17

శుభాకాంక్షలు

★

త్వరలో వస్తున్నారు!

మాష్టర్ కిలాడీలు

శ్రీ విజయరాణి కంబైన్స్ చిత్రం

★

నిర్మాత :
శ్రీ జె. ఎం. కృష్ణంరాజు

సమర్పణ :
శ్రీ చుండ్రు సూర్యనారాయణ

నిర్వహణ :
శ్రీ కె. ఎం. నాయుడు

మాటా-మంతీ

"హల్లో! బాగున్నావా....?"

"మీ దయవల్ల. ఫరవాలేదు...."

"ఏ మాత్రం పిక్చర్లున్నాయిప్పుడు?"

"చెప్పుకుందుకు చాలా వున్నాయి. కాని మంచి కేరక్టర్లు అన్నవి ఏ రెండో మూడో మాత్రమే వున్నాయి. ఆ పిక్చర్లు బాగా పోవాలి. అప్పుడేమైనా దేవుడు దయతలవాలి. అంత వరకూ యింతే, నగర సంకీర్తన!"

"ఎవర్నడిగినా అలాగే అంటున్నారు. రానున్న సినిమాల మీద ఎవరికీ కూడా ఏ భరోసా వున్నట్టు కనబడ్డంలేదు. నిర్మాత నడిగితే ఏమో నేను చెయ్యవలసింది చేశాను. తర్వాత అదృష్టం అంటాడు. దర్శకుడూ అంతే. చూస్తున్న సినిమాలూ అలాగే ఏడుస్తున్నాయి...."

"నీ తల్లి కడుపు చల్లగా! అన్నావుగా ఆమాట! అలాగే ఏడుస్తోంది."

"కంపెనీలు పెరిగాయి. నెలకు 5, 6 చిత్రాలు వస్తున్నాయి. కాని ఎవరికీ శాటిస్‌ఫాక్షన్ వుండక పోవడానికి కారణం ఏమిటంటావు?"

"అది పెద్ద పెద్ద వాళ్ళకే కొరకబడని ప్రశ్న. మనకేం తెలుస్తుంది. ఏదైనా మాట్లాడితే వీడింత తెలివిమీరి పోయాడని మోస్తారు. నాచేత ఎందుకు వాగిస్తావుగాని ఎప్పుడొచ్చావు. ఏమిటి సంగతి? అక్కడ పిక్చర్లు ఎలా పోతున్నాయి?"

"పెద్దగా బాబోయ్ అన్నది ఏదీలేదు. అలాటివి యింక రావనుకుంటాను."

"అదేమిటి? కోడలు దిద్దిన కాపురం కూడా అంతేనా?"

"దాని సంగతి నాకు తెలియదు. థియేటర్ల దగ్గర క్రౌడ్స్ జాస్తీగానే వున్నాయి."

"పెద్ద హీరో పిక్చరు. ఫస్టు వీక్. ఎలాగయినా అలాగే వుంటుంది. టాక్ ఎలావుంది అన్నది అడుగుతున్నాను."

"పెద్ద హీరోల పిక్చర్లమీద మొదటి ఒకటి రెండు వారాలూ టాక్ కూడా నమ్మలేం, బాగుండలేదు బోరు అని కొందరంటే అమ్మ బాబోయ్ అని కొందరంటారు. అభిమానులు కదూ—పెరిగి పోయారు. ఏదీ నిజం మాట్లాడుకోనియ్యరు. నిజం చెప్పరు."

రెండు వైపులా రెండూ నిక్కబెట్టి ఎక్కుబెట్టుకు కూర్చుంది విజయలలిత. రెండు పిస్తోళ్ళూ కూడా నూనె వ్రాసినట్టు నిగనిగా మెరుస్తున్నాయి! పడిపోకేం చేస్తారు ఎంత మగవాళ్ళైనా! విజయలలిత యీ విధంగా ఎంతమందిని దెబ్బ తీసిందో "రౌడీ రాణి" చూస్తే తెలుస్తుంది!

"అది సరేలే....యింతకీ నువ్వింకా చూడలేదన్నమాట?"

"రెండు వారాలు పోయాక నిర్మోగమాటంగా చెప్పే వాళ్ళెవరైనా బాగుందని చెబితే చూస్తాను. అలా అలవాటయి పోయాను. నేనే కాదు. చాలామంది."

"దేశమంటే మనుషులోయ్ చూశావా?"

"తొందరేముంది—నాలుగైదు వారాలుపోతే ఆ తర్వాత చూద్దామనుకున్నాను. ఎవరిని నమ్మాలి చూశాను. అదికూడా ఎవరో చెబితే. కాస్సేపు కడుపుబ్బ నవ్వుకున్నాను...."

"అంత బాగుందా?"

"నిజంగా చాలా బాగుంది. కాని నాలుగుగైదు వారాల కంటె పోదు."

"బాగుందంటున్నావ్?"

"నాకు బాగుంది. బాగున్న వన్నీ బాగా ఆడుతున్నాయా? బాగుండలేదనుకున్నవి శత దినోత్సవాలు చేసుకోలేదా?"

"హరనాధ్ ఎలా వున్నాడు అందులో!"

"అద్భుతంగా వున్నాడు. రాజశ్రీకూడా చక్కరకేళీ పండులావుంది. వీళ్ళకేంగాని చంద్రబాబును చూస్తే అలాటి హాస్య నటుడు మనకి ఒక్కడూలేడేమో అనిపించింది- తను నవ్వకుండామన్ని కడుపుబ్బ నవ్వించాడు."

"గట్టిగా అనకు. మనం ఏదో కుట్రచేస్తున్నా మన్నంత గొడవచేసి కడుపుమీద కొడతారు కబుర్లు జారేసి...."

"మీ చావు తగలెయ్య! ఏదీ సరిగ్గా మాట్లాడుకోరేమయ్యా మీరు! ఇంత బెతుకు బెతుగ్గా ఎన్నాళ్ళు బతుకుతారు. అక్కడేమో జనానికి మీరేదో మొనగాళ్ళు అని ఓ భ్రమ!"

"అ భ్రమా-ఆ సన్మానాలూ అక్కడకూడా లేకపోతే మేము ఏనాడో యీ ముదనష్టపు వాతావరణానికి గుడ్ బై కొట్టి చక్కా వచ్చేవాళ్ళం. ఆ ఫాల్స్ ప్రస్టేజిలోనే బ్రతికి పోతున్నాం. యిక్కడ లేకపోయినా ఆక్కడైనా కాస్త పరపతుందని."

"సరేగాని మన జగజ్జెట్టీలు బేంకాక్ లో అరెస్టయారు గదా, ఏమైంది వాళ్ళ సంగతి?"

"యిప్పట్లో వాళ్లకి విడుదల వుండదని వూరంతా చెప్పు కుంటున్నారు. పెద్ద పెద్దలుకూడా అదే అంటున్నారు."

"అలా అంటావేవిటి. వాళ్ళు నేడో రేపో వచ్చేస్తున్నా రని యిందాకానే అక్కడ ఎవరో అనుకుంటుంటే విన్నాను?"

"అదీ విన్నాను. కాని ఏది నిజం అన్నదే తెలియడం లేదు. వాళ్లు నేడో రేపో వచ్చేస్తే రారన్న ప్రచారం అబద్ధం. రాకపోతే వచ్చేస్తున్నారన్న ప్రచారం అబద్ధం."

"వచ్చేస్తే గిస్తేవాళ్లు నిర్దోషులన్నది తేలిపోయినట్లేగదా?"

"అది మనం ఎలా చెప్పగలం? అక్కడ పట్టుబడింది దేనికో-మన గవర్నమెంటు ఏం చేసిందో-ఏ షరతుమీద విడుదల అయారో అవన్నీ తేలితే తప్ప వాళ్ళ నిర్దోషిత్వం ఋజువయినట్టుకాదు. కాని ఒక్కటి మాత్రం నిజం."

"ఏమిటది?"

"వాళ్లు మంచివాళ్ళు. వ్యాపారంలో ప్రిన్సిపుల్స్ గలవాళ్లు. వాళ్ళు బాగుండాలి."

"సెభాష్! సరేగాని ఏమిటి-యిందాకా ఏదో ట్రాజడీన్యూస్ విన్నాను! హీరో నాగేశ్వర్రావు సోదరుణ్ని ఎవరో హత్య చేశారట?"

"పేపర్లో పడిందని ఎవరో చెప్పారు. ఏమిటో పాపం!"

"ఏదో ఆడదాని గొడవని కొందరూ కక్షలు అని కొందరు అంటున్నారు?"

"అది రేపు చట్టరీత్యా తేలుతుంది. మనకేం తెలుసు గనుక?"

"ఎంత మారిపోయావయ్యా! మాటల్లో ఎంత జాగ్రత్త నేర్చుకున్నావ్?"

"ఇక్కడ ఆర్నెల్లు నువ్వుంటే నీకూ వస్తుంది యీ జాగ్రత్త. మంచికి మంచీ చెడుకుచెడూ మాట్లాడిన వాడెవడూ బాగున్న పాపాన పోలేదిక్కడ. గేయాలు రాసి చిరతలు పుచ్చుకుని చిందులు తొక్కుతూ కా కా పాడగలిగిన వాడికే బ్రతుకిక్కడ. కొందరిలా అంతగా చెడిపోలేదు నేను."

"ఇంకేమిటి విశేషాలు? యీరోజు షూటింగేమీ లేదా!"

"లేదు. అలా ఓసారి అంజలీదేవిగారింటి దాకా పోయొచ్చి యిక్కడ నిలబడ్డాను."

"ఆవిడేదైనా కొత్త పిక్చరు మొదలెట్టారా?"

"అబ్బే అదికాదు. యీ మధ్య ఆదినారాయణరావుగారు చాలా జబ్బుపడ్డారు. అలా ఓసారి చూసొద్దామని వెళ్ళాను."

"ఫరవాలేదే! మంచి డిప్లమసీ నేర్చుకున్నావ్ నువ్వు కూడా! అయితే అక్కడ వేషం ఖాయమన్నమాట?"

"ఛీ! ఛీ! అదేం లేదు. ఆయన వేషం యిచ్చినా ఒకటే యివ్వక పోయినా ఒకటే. వేషం యిచ్చినా అక్కడ డబ్బు రావడం చాలా కష్టం. ఆయన సంస్కారం సౌజన్యం గల సరసుడు. స్నేహపాత్రుడు...."

"ఓ మూల సరసుడూ సంస్కారీ అంటావ్-మరో మూల డబ్బివ్వరంటావ్."

"అదీ నిజమే యిదీ నిజమే, కొన్నిచోట్ల డబ్బుకంటె ముఖ్యం ఆప్యాయత. కొన్నిచోట్ల ఆప్యాయతక్కర్లేదు తిట్టి డబ్బు చేతులో పెడితే చాలు."

"ఏమిటో విచిత్రమైన వాదం. అవునుగాని యీ వేళ నేను వస్తుంటే చూశాను. చాలామంది సినిమా వాళ్ల కార్లు నెల్లూరు వైపుపోతున్నాయేమిటి? "ఏదైనా ఔట్ డోర్ షూటింగా?"

రాజశ్రీ కళ్ళ కంటె కాటుకకే యింపార్టెన్స్ వుంగిక్కడ, ఫీలింగ్స్ దాచుకుందుకు అదో పదునైన ఆయుధం. కమ్మగా చూస్తోందో లేక నువ్వెన్నో వాడవు అనుకుంటోందో చెప్పలేం గాని రామకృష్ణ మాత్రం ఘాటు ప్రేమలోనే వున్నాడు. "ఎవరిని నమ్మాలి" అన్న చిత్రంలో యిదో ప్రశ్న!

"అదేం కాదు. నెల్లూరు కాంతారావు చనిపోయాడు కదూ-కర్మదినం. అందుకని వెళ్ళుంటారు."

"విన్నాను విన్నాను. పాపం. ఫహిల్వాన్ కదా - ఏమొచ్చింది అర్ధాంతరంగా?"

"పిల్లలు పుట్టడానికి ఆపరేషన్ చేయించుకున్నాట్ట. అదేదో ఫెయిలయింది. దురదృష్టం...."

"మద్రాసులో నిర్మాతగా వుంటూ కావలసినంత ఎక్విప్‌మెంటున్న యీ నగరాన్ని ఒదిలేసి నెల్లూరులో ఆపరేషన్ చేయించుకోవడం ఏమిటి?"

"నెల్లూరులో కాదు. నూజివీడులో. దురదృష్టం అలా తోసుకువచ్చినప్పుడు అంతే."

"పాపం!—అదిసరేగాని ఏమిటీ వింత? యిక్కడెక్కడో భూమిని బ్రద్దలు కొట్టుకుని వినాయకుడు వెలిశాట్ట?"

"వెలియడం అయింది. పీకెయ్యడం అయింది. ఆ స్థలం మహమ్మదీయుల మసీదుకి కేటాయించబడింది. పరమత సహనంలేని మన దేవుడు అక్కడ అమాంతంగా అవిర్భవించడంతో న్యాయ పరిరక్షణకు కంకణం కట్టుకున్న డి. ఎం. కె. నాయకులు ఎత్తిపారేశారు."

"బావుంది. మనలో మనమే కాదు. దేవుళ్ళని కూడా ఫూల్స్ చేసేస్తున్నాం అన్నమాట?"

"మరి? ఎక్కడా చోటులేనట్టు ఆ దేవుడు ఆ బురదలోనే వెలియాలా చెప్పు!"

"సరేగాని భోజనం ఎక్కడ? పెళ్ళి గిళ్ళి....?"

"ఓ! నలుగురు పిల్లలిప్పుడు. అయిదో దానికి రెడీ. అందుకే నాకూ హోటలు తప్పదిప్పుడు."

"బలే బాగుంది! ఫామ్లీ ప్లానింగ్ అంటూ ప్రభుత్వం యింత మొత్తుకుంటున్నా నీ చెవికి ఎక్కలేదన్నమాట?"

"ఎక్కింది. కాని ఆపరేషన్లంటే భయంవేసి మానుకున్నాను. విన్నావుగా నెల్లూరు కాంతారావు వార్త!" *

స్పెషల్ న్యూస్

ఆచూకీ తెలియని మా ప్రత్యేక విలేఖరి

చెయ్యేరు, అక్టోబరు 32—

కాకినాడ యాత్రనుంచి తిరిగి వచ్చిన సుబ్బరామయ్యను అభినందిస్తూ పశ్చిమ గోదావరిజిల్లా కోనసీమలోని చెయ్యేరు మిత్రులు చెయ్యేరులో ఘనంగా సన్మానం చేశారు. కృష్ణఒడ్డునగల మునసబుగారి బంగళాలో జరిగిన యీ సత్కార సభకు చుట్టుపట్ల పల్లెలనుంచి పలువురు ఎర్రపంచిల వాళ్ళూ కొడవళ్ళ కూలీలూ విచ్చేశారు. మునసబుగారు మాట్లాడుతూ సుబ్బరామయ్య చెయ్యేరుకు ఘనత తెచ్చాడనీ అతడు అక్కడ పుట్టి పెరిగి కాకినాడకు పోయి రావడం అతని ఘనతకు నిదర్శనమనీ అభినందించారు. గుళ్ళో పూజారి వెంకుశాస్త్రి గారు మాట్లాడుతూ సుబ్బరామయ్య ఇంత గొప్పవాడౌతాడని పుట్టినప్పుడే వాళ్ళ అమ్మతో అన్నాను అన్నారు. పౌరోహిత్యాల అవధానులు మాట్లాడుతూ కాకినాడకు చెందిన ముచ్చట్లు వినాలని సభికులు కుతూహలపడుతున్నారనీ సుబ్బరామయ్య గారు ఆ ముచ్చట తీర్చాలనీ కోరారు. తనకు జరిగిన సత్కారానికి సమాధానం చెబుతూ సుబ్బరామయ్య: "ఈ రోజుల్లో కాకినాడ యాత్ర దుస్సాధ్యమనీ అటువంటి దుస్సాధ్యాన్ని సుసాధ్యం చేసుకోగలిగిన తన ఘనతకు తనే పరవశిస్తున్నాననీ పదిమంది మెచ్చుకోవడంలో గొప్పేముంది గనుక అనీ అన్నారు.

"నేను కాకినాడ పోయి వచ్చానంటే అదంతా నా అదృష్టం కాదు. మా తల్లి దండ్రుల అదృష్టం. నాకు పాఠాలు చెప్పిన గురువుల పూర్వ పుణ్యఫలం. నన్ను కని పెంచిన యీ చెయ్యేరు గడ్డ చేసుకున్న సుకృతం. యింకా చెప్పాలంటే యిక్కడ చేరిన మీ అందరి పూర్వ పుణ్యఫలం" అని సుబ్బరామయ్య సంతోషంతో చెప్తుకుపోతుంటే సభ్యుల హర్ష ధ్వానాలతో మునసబుగారి బంగళా దద్దరిల్లి పోయింది.

"జన్మ ఎత్తిన ప్రతివాడూ చూడవలసిన దేశం కాకినాడ. కాని మీ అందర్లో ఒకడిగాపుట్టి నేను ఆ అదృష్టానికి నోచు

"సోదర సోదరీమణులారా! రెండువందల ఏళ్లబానిసలుగా బ్రతికాం. యిరవై మూడేళ్లగా స్వతంత్రులంగా బ్రతుకుతున్నాం. మన రైళ్ళు మనం తగులబెట్టుకుందుకూ మన పట్టాలు మనం పీక్కుందుకూ మనకు రైటువుంది అని యిన్నేళ్ళుగా నిరూపించుకుంటూనే వచ్చాం. యింకొక్క రెండేళ్ళు ఆగితే సోషలిజం కూడా సాధించేవాళ్ళం. యీలోగా యిందిరాగాంధీ మమ్మల్ని విడదీసి బయటకునెట్టి దేశద్రోహులుగా చిత్రిస్తోంది. ఆవిడే సోషలిజం తేదల్చుకుంటే మరో 23 ఏళ్ళయినా పడుతుంది. యింత కాలంగా మేము పడ్డ శ్రమంతా వృథా అయిపోతుంది. మీరే తేల్చుకోండి రెండేళ్ళలో సోషలిజం కావాలో — యిరవై మూడేళ్ళలో సోషలిజం కావాలో........"



పల్లెపట్టున పొలాల్లో యింత సీటైన అందగత్తె ఉంటారనీ, వాళ్లు కూలి చేసుకుని బ్రతుకుతారనీ తెలిస్తే మన నిర్మాతలు యింత కాలంగా కొత్త తారలకోసం యిన్ని అగచాట్లు పడేవారా? మెరక వీధులూ యిసుకవీధులూ ఒదిలేసి పొలాలమీదే పడేవారు! పది లక్షల సుమారు ఖర్చుతో జగపతీవారు శ్రీ రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో తీస్తున్న "దసరా బుల్లోడు"లో మాత్రమే యిలాటి పొలం పిల్లల్నే వెనకనుంచి సరసమాడే పురుషుల్ని చూస్తాం మనం!

కున్నానంటే ఎంతో గర్వపడుతున్నాను. ఇంక ముచ్చట్లు అడిగారు గనుక చెబుతున్నాను. తిన్నగా మసూరు బల్లకట్టు దాటాను. అది మీ రెవరూ యింతవరకూ దాటలేదనుకోండి. నేను దాటగలిగాను. అదే నా ఘనత. నిజంగా చాలా సాహసమే అనుకోండి."

మధ్యలో ఎవరో అడిగారు. "బల్లకట్టు దాటుతుంటే మీ అనుభూతి ఏమిటి?" అని.

"అదే చెబుతున్నాను. కాలవలో నీళ్ళు చెరువులో లాగే బల్లకట్టు కదులుతుంటే గిలగిల మన్నాయి. డబ్బుంటే సాధించలేనిది లేదు గనుక వాడికి ఓ అర్ధణా యిచ్చి బల్లకట్టు దాటాను. ఆ తర్వాత ఏదో పెద్ద బండి వచ్చింది. బల్లకట్టు దాటగానే కాదనుకోండి. అలా కొన్ని మైళ్ళుపోయాక. నమ్ముతారో లేదో గాని ఆ బండి పది కొంపలు తగులబెడుతున్నంత పొగ కక్కుకుంటూ వచ్చింది. నమ్మితే నమ్మండి. లేకపోతే లేదు. ఆ బండికి ఎడ్లు లేవు. పొడుగాటి యినప బద్దిలమీద దానంతట అది వెళ్ళిపోతుంది. అబ్బ! వూచలు పట్టుకుని చూస్తుంటే కళ్ళు గిర్రున తిరుగుతాయి అనుకోండి ఆ స్పీడుకి!...."

"నా బాబే! ఎంత యింగ్లీషు మాట్లాడుతున్నాడు!" తల్లి మురిసిపోవడం సభ్యులంతా విని హర్ష ధ్వానాలు చేశారు.



కాకా మనిషిని పతనం చేస్తుంది. విమర్శలు ముందుకు నడిపిస్తాయి. అది శోభనబాబే ఒప్పుకో గలడిప్పుడు. కాగడాలో విమర్శలు అతనిలో కష రగిల్చాయి. కృషి ప్రారంభించాడు. ఔననిపించుకుంటూ దార్లో పడుతున్నాడు. చాలావరకూ పడ్డాడు. కావలసింది అదే తప్ప కాగడాపట్ల అతని అనురాగం కాదు. "బస్తీకిలాడీలు" లో పాత్రలో ముఖాన్ని పలికిస్తున్నాడు.

"ఆ తర్వాత కాకినాడ చేరాను. అది చాలా గొప్పదేశం. భారతదేశానికి మించి ఎంతో అభివృద్ధి చెందిన దేశం. ఆ నగరం మధ్యగా ప్రవహిస్తున్న కావేరిమీద ఆ దేశం ప్రభుత్వం కట్టిన బ్రిడ్జి చూస్తే యింజనీరింగ్‌లో వాళ్ళు ఎంత పెరిగారు. ఎంత సాధించారు? అని ఆశ్చర్యం కలిగింది."

"అక్కడందరూ ఏమిటి తింటారు?" ఒక ప్రశ్న వచ్చిందిసభలోంచి.

"అక్కడందరూ అన్నమే తింటారు. పశువులకు మాత్రమే గడ్డి పెడతారు. అంతా మనలాగే అనుకోండి. రాగా పోగా అక్కడ సినిమాలు మన ముమ్మిడారంలో లాగ తడకల షెడ్డులో ఆడరు. ఆ దేశం ఎంత యింప్రూవ్ అయిందో చెప్పాలంటే బ్రహ్మాండంగా కట్టిన సుందర రాతి మందిరాల్లో ఆడుతున్నారు. వర్షం వస్తే బయటకువస్తేగాని మనకు తెలియదు.ఆట ఆడేస్తూనే వుంటారు. ఎంత చిత్రమో చూడండీ!"

"అక్కడ ఆడవాళ్ళూ మగవాళ్ళూ అందరూ మనలాగే వుంటారా?" మరో ప్రశ్న.

"ఛీ! ఛీ! వాళ్ళు చాలా పెరిగిపోయారు. ఆ దేశంలో సూర్యనారాయణపురం అని ఓ వూళ్లో ఆడవాళ్లు ఎంత స్వేచ్ఛగా బ్రతుకుతున్నారో చూస్తే మన ఆడది ఆ స్థితికి ఎప్పుడు వస్తుందా అనిపించింది నాకు. రెండే రెండు రూపాయలు-ఆ—ఆ తర్వాత దా నిష్టం-మనిష్టం. అడిగేవాళ్లుండరు! కావాలంటే సినిమాకి కూడా తీసుకుపోవచ్చును. ఇంకో అయిదిస్తే ప్రొద్దున్నదాకా అడిగేవాడుండడు దాన్ని ఎక్కడికెళ్ళావని!"

కాస్సేపు నిశ్శబ్దం.

"ఇంకేదైనా అడిగేవాళ్ళుంటే అడగవచ్చును."—సుబ్బరామయ్య ప్రశ్నల కోసం ఎదురు చూస్తున్నాడు.

"అక్కడ కల్లంగళ్లు వున్నాయా? చవకా-ప్రియమా?"-జువ్వలపాలెంనుంచి వచ్చిన ఓ పత్రికా విలేఖరి అడిగాడు.

"నేను తిరిగింది బజార్లో తిరిగాను. అక్కడెక్కడా కల్లంగళ్లు నాక్కనిపించలేదు. హాయిగా పెద్ద పెద్ద బ్రాందీషాపులు వున్నాయి. బుడ్డి ఖరీదు నలభై రూపాయలు వుంటుంది...."

"అమ్మ బాబోయ్! మనకైతే ఒక నెలకి సరిపోతుంది ఆ డబ్బు!" ఒక సభ్యుడి ఆశ్చర్యం—

"అక్కడ సంపాదన కూడా అలాగే వుంటుంది ప్రతి వాళ్ళకీ. ముఖ్యంగా నేను బస వున్న హోటలులో సర్వెంటు రోజూ నలభై సంపాదిస్తాడంటే నమ్మండి....అయ్యా! మీకేం కావాలని మన వెంట బడతారు. ఏ దడిగినా సరే రెండు రూపాయలు వాడి ముఖాన కొట్టామా-అరనిముషంలో పట్టుకు వస్తాడు...."

"ఏమైనా ప్రతి ఒక్కరూ చూడవలసిన దేశం కాకినాడ. అక్కడ వందలాది సొరంగాలు వున్నాయి. ఒకచోట చూశానూ ఎక్కడికి పోతున్నానో తెలియలేదనుకోండి! ఆ విద్యుద్దీపాలూ- ఒకేఒక్క గంట వెయిట్ చేస్తే వచ్చే బస్సులూ గలగలమంటూ మీదనుంచి పోతాయా అని భయోత్పాతం కలిగించే రిక్షాలూ ఒకటేమిటి అది భూతల స్వర్గం. నేను చూసి రాగలిగానంటే మా అమ్మ చేసుకున్న పూర్వ పుణ్యం....ఇప్పటికే కాలాతీతమైంది...."

అంటూ ముగించాడు సుబ్బరామయ్య! *

న్యూస్ రీల్

నందినీ ఫిలిమ్స్ "అత్తలూ-కోడళ్ళూ"

నందినీ ఫిలింస్‌వారు సరికొత్త సంవిధానంతో నిర్మిస్తున్న నవరసభరితమైన సాంఘిక చిత్రం "అత్తలూ - కోడళ్ళూ" షూటింగ్ ప్రారంభోత్సవం ఆగస్టు 26 న వాహినీ స్టూడియోలో అత్యుత్సాహంగా జరిగింది.

ఈ ఉత్సవానికి ఫిలిం పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేశారు. నంద్యాల మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. సుబ్బరాయుడు శ్రేష్ఠి అతిథిగా విచ్చేశారు.

నంద్యాల పురప్రముఖులు, న్యాయవాది శ్రీ ఎం. కృష్ణమూర్తిగారు సంప్రదాయ పూజ గావించారు. విజయా ప్రొడక్షన్స్ అధినేత శ్రీ బి. నాగిరెడ్డిగారు నందినీ ఫిలింస్ బ్యానర్‌పై క్లాప్ కొట్టారు. నంద్యాల నగర ప్రముఖులు, స్థానిక ప్రతాప్, రామనాథ టాకీస్‌ల యజమాని శ్రీ రామనాథ రెడ్డిగారు కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

అందాలు చిందుతూన్న సుందర భవనం హాలులో— అందాల తార మణిమాల హొయలొలుకుతూ—వీణ మీటుతూండగా....

"ఈ వీణ పలికించు ఎన్ని రాగాలో
నాలోన పులకించు ఎన్ని భావాలో...."

పాట చిత్రీకరణతో తొలి షెడ్యూలు షూటింగ్ ప్రారంభమయింది.

నిర్విరామంగా వారంరోజులపాటు జరిగిన ఈ షెడ్యూలులో—నాగభూషణం హీరోకృష్ణ చురుకైన నటుడు చంద్రమోహన్ నవ్వుల తారలు-సూర్యకాంతం ఛాయాదేవి రాజబాబు అల్లు రామలింగయ్య కె. వి. చలం రావి కొండల రావు—మొదలగువారితో దర్శకులు పి. చంద్రశేఖరరెడ్డి- కొన్ని రసవత్తర దృశ్యాల్ని చక్కగా చిత్రీకరించారు.

తారాగణం:—వాణిశ్రీ కృష్ణ నాగభూషణం మణిమాల చంద్రమోహన్ ఛాయాదేవి అల్లు రామలింగయ్య సూర్యకాంతం నిర్మల రాజబాబు పేరుమాళ్ళు కె. వి. చలం రావి కొండలరావు మొదలగువారు.



మనస్సులో ఏదో మల్లయుద్ధం సాగుతోంది. ఆర్థిక సమస్య అయితే ఆ వికాసం వుండదు. బుడ్డి సమస్య అయితే అంత ఆలోచన అనవసరం. హరనాద్‌కే అంత సమస్య కాగలిగిన ఆ పిల్ల ఎవరో మనం చెప్పలేం, అలాటివి చెప్పడు కూడా. శ్రీ శేషయ్యచెట్టి నిర్మిస్తున్న "బస్తీకిలాడీలు"చూస్తే ఆ పిల్ల ఎవరో తెలుసుకోవచ్చు!

సాంకేతికవర్గం;—రచన: పినిశెట్టి. నిర్మాణ నిర్వహణ: పి. వి. రమణయ్య సహకార దర్శకులు: మన్నె రాధాకృష్ణ పి. బ్రహ్మానందరావు నిర్మాతలు: నారాయణ సుబ్బరాయుడు జె. ఎ. రామసుబ్బయ్య కె. సుబ్బిరెడ్డి దర్శకులు: పి. చంద్రశేఖర రెడ్డి బి. ఏ. విడుదల: శ్రీ ఫిలింస్.



చేతిలో వున్న పుస్తకాన్ని బట్టీ ప్రక్కనున్న స్నేహితుణ్ని బట్టీ మనిషి మానసికౌన్నత్యాన్ని గురించి తెలుసుకోవచ్చు నంటారు పెద్దలు. ఇది ముగ్గురు కేరక్టర్ యాక్టర్ల మధురమైన కాంబినేషన్. తిలక్ నిర్మిస్తున్న "యీడూ జోడూ"లో (హిందీ) గుమ్మడి ప్రతిభకు ముగ్ధులై మురిపిస్తున్న అశోక్‌కుమార్ జైరాజ్‌లు. తెలుగు నటుల కింత స్పోర్టివ్ మెంటాలిటీ ఎప్పుడు వస్తుందో!

శ్రీ తోట సుబ్బారావు "పట్టినదల్లా బంగారం"

శ్రీ లక్ష్మి పిక్చర్స్ అండ్ కో పతాకం క్రింద శ్రీ తోట సుబ్బారావు సమర్పించు హాస్య రసభరితమైన సాంఘిక చిత్రం "పట్టిన దల్లా బంగారం" యిప్పటికి 8 రీళ్ళ చిత్రం పూర్తి అయింది. మళ్ళీ షెడ్యూలు ప్రకారంగా ఈ సెప్టెంబరు 20 తేదినుండి 30 వ తేదీవరకు జరిగిన షూటింగ్‌లతో 11 రీళ్ళ చిత్రం పూర్తి అయింది. శరవేగంగా యీ చిత్రాన్ని పూర్తి చేసి నవంబరుమాసంలో విడుదల చేయాలని శ్రీ తోట సుబ్బారావుగారి సంకల్పం. ఈ చిత్రానికి ఔట్‌డోర్ షూటింగ్‌లుకాక- ఇన్ డోర్స్‌లో 25 సెట్స్‌పై షూటింగులు జరుగవలసియుంది. ఇవ్పటికి కొన్ని ముఖ్యమైన సెట్స్‌పై షూటింగులు పూర్తి చేశారు. శ్రీ చలం ద్విపాత్రాభినయం ప్రత్యేకార్షణగా గల యీ చిత్రంలో-జగ్గయ్య రమణారెడ్డి హరనాధ్ అల్లు రామలింగయ్య కె. వి. చలం రామచంద్రరావు కె. సత్యనారాయణ సాక్షి రంగారావు సారధి సురేన్ బాబు రామదాసు సి. హెచ్. కృష్ణమూర్తి మిక్కిలినేని బాలకృష్ణ జయంత్ మోతుకూరి సత్యం మనోహర్ కృష్ణయ్య డా. శివరామకృష్ణయ్య శ్యామలరావు కోళ్ళ సత్యం పంచాద్రిస్వామి నారాయణ అర్జా జనార్ధనరావు చలపతిరావు వెంకటేశ్వరరావు అనంతాచారి ఏడిద నాగేశ్వరరావు రాజశ్రీ సలీమా

సంధ్యారాణి విజయశ్రీ హలం పుష్పకుమారి హేమలత మంజుల లక్ష్మీకాంతమ్మ వరలక్ష్మి మున్నగు తారాగణమంతా నటిస్తున్నారు.

కథ మహేంద్ర. మాటలు బి.ఎల్.ఎన్. ఆచార్య. సంగీతం ఘంటసాల. డైరెక్షన్ జి. వి. ఆర్. శేషగిరిరావు. నిర్మాత పి. వెంకటరత్నం.

"బస్తీ కిలాడీలు"

శ్రీ చిత్ర పతాకం క్రింద నిర్మింపబడుతోన్న క్రైమ్ థ్రిల్లర్ "బస్తీ కిలాడీలు" చిత్రం యిప్పటికి 10 రీళ్ళు తయారయింది. అడుగడుగునా సంభ్రమాశ్చర్యాలు గొలిపే కథా గమనం గల యీ చిత్రంలో యస్. వి. రంగారావు పద్మనాభం హరనాథ్ రాజనాల అల్లు రామలింగయ్య రామచంద్రరావు శేషయ్య రామకోటి పొట్టి ప్రసాద్ నూతన నటుడు జి. రామారావు విజయలలిత సంధ్యారాణి ఎల్. కాంచన సుమ— ప్రభృతులు నటిస్తున్నారు. కథ, మాటలు రాజశ్రీ. సంగీత దర్శకుడు : యస్. హనుమంతరావు యీ చిత్రంలోని ఆరు పాటలకు మధురమైన సంగీత బాణీలను పొదిగారు. దర్శకత్వం : జి, వి. ఆర్. శేషగిరిరావు: నిర్మాతలు : కె. శేషయ్య జి. వి. రామచంద్రరావు. ఆంధ్రలో శ్రీ కుమారస్వామి పిక్చర్సు నైజాంలో పద్మా పిక్చర్స్‌వారు సీడెడ్‌లో బలరామ్ పిక్చర్సు వారు విడుదల చేస్తారు.

కనకాభిషేకం

ఈ సెప్టెంబరు మాసం వినాయక చవితి శుభదినమున రాజమండ్రిలో వేలాది ప్రజల సమక్షంలో - నయనానందకరమైన వేదికమీద శ్రీ గణపతి సేవాసంఘంవారు ప్రముఖ చలన చిత్ర సంస్థ పి. యస్. ఆర్. పిక్చర్సు నిర్మాత అయిన శ్రీ పింజల సుబ్బారావుగారికి వైభవోపేతంగా కనకాభిషేకంచేశారు. శ్రీ సుబ్బారావు-సదరు సంఘం వారలకు ప్రజలకు కృతజ్ఞతాంజలులు తెలుపుకున్నారు.

పి. యస్. ఆర్. పిక్చర్సు
"విక్రమార్క విజయం"

"మాతా శాంభవీ! నీ దివ్యమంగళ స్వరూప సందర్శనం కోరి ఉపాసనకు బయల్దేరుతున్నాను. అనుగ్రహించి ఆశీర్వదించు తల్లీ" అంటూ వీరసేన మహారాజులు తన ఆరాధ్య దైవమునకు భక్తి శ్రద్ధలతో మ్రొక్కాడు అతి గంభీరంగా.

ఈ దృశ్యాన్ని - పి. యస్. ఆర్. పిక్చర్సు వారి మహత్తర జానపద చిత్రం "విక్రమార్క విజయం" యీ సెప్టెంబరు మాసం 14 వ తేదిన వాహినీ స్టుడియోలో ఫస్టు ఫ్లోర్‌లో ప్రారంభమైన సందర్భంలో తొలి షాట్‌లో వీరసేన మహారాజు పాత్ర ధరించిన శ్రీ యస్. వి. రంగారావుపై చిత్రీకరించటం జరిగింది. పద్మశ్రీ ఎన్. టి. రామారావుగారు కెమెరా స్విచ్ ఆన్ చేయగా - ప్రముఖ నిర్మాత శ్రీ త్రివిక్రమరావు కాప్ కొట్టారు. ప్రారంభోత్సవానికి శ్రీ నాగిరెడ్డి తదితర నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. శోభాయమానంగా రూపొందింపబడిన గంధర్వలోకం సెట్‌పై 14 వ తేదీన ప్రారంభమైన యీ షూటింగులు 22 వ తేదీ వరకు జరుగింది. ఈ సెట్‌లోనే శ్రీ చిల్లర భావనారాయణ వ్రాసిన—

"విజయధీరా రణవిక్రమా
సరసకళా మధురిమల
సుమమాల అందుకోరా"

పాటను రాజశ్రీ ధనశ్రీల నృత్యాలపై చిత్రీకరించారు. ఈ పాటను పి. సుశీల, యస్. జానకి మధురంగా పాడారు. భూలోకంనుంచి గంధర్వలోకానికి మణిమంజిరిపై మోహావేగంతో వెంటబడి వచ్చిన వీరసేన మహారాజులు గంధర్వులతో భయంకరంగా యుద్ధం చేయటం మున్నగు గంధర్వలోకానికి సంబంధించిన సన్నివేశాలను రమణీయంగా ఎస్. వి. రంగారావు, గంధర్వరాజు చిత్రరథుడుగా ప్రభాకరరెడ్డి అతని భార్య కాంతిమతిగా సహిదా, అతడి కుమార్తెలు రూపవతిగా రాజశ్రీ, మణిమజింరిగా ధనశ్రీ ఈ గంధర్వలోకం సెట్‌లో పాల్గొన్నారు. మరియు అంజలీదేవి విజయనిర్మల రామకృష్ణ బాలయ్య బాలకృష్ణ త్యాగరాజు ప్రభృతులు నటిస్తున్నారు.

ఇంకా ప్రముఖ తారాగణమంతా నటించనున్న యీ చిత్రాన్ని అతి త్వరలోనే పూర్తి చేసి విడుదల చేయాలని నిర్మాతశ్రీ పింజల సుబ్బారావు సంకల్పం.

ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే మరియు దర్శకత్వం : శ్రీ గిడుతూరి సూర్యం. సహకార దర్శకుడు: జి. పి. ప్రభాకరరావు, సహాయ దర్శకత్వం బాధ్యతను ప్రముఖ రంగస్థలప్రయోక్త సనకాగారు నిర్వహిస్తున్నారు. కథ-మాటలు : చిల్లర భావనారాయణ, సంగీతం : ఎ. ఎ. రాజ్, కెమెరా : హెచ్. ఎస్. వేణు, కూర్పు : కందస్వామి, కళ: వాలి మరియు కుదధవల్లి నాగేశ్వరరావు, నృత్యం : రణధీర్, స్టంట్ : మాధవన్, ప్రెస్ రిలేషన్స్ : శ్రీకృష్ణ.

"అనూరాధ"లో ఓ హైలైట్

ప్రేమ-పాలవ్యాపారి లింగం ఒక్కగా నొక్క బిడ్డ. బస్తాడు వేరు శనక్కాయల్ని రెండు రోజుల్లో తినేసే తిండిపోతు. అందుకే-వంటవాడు యాదయ్యని ఇట్టే ప్రేమించేసింది-అతన్ని పెళ్ళిచేసుకొని మాంచి వంటలు చేయించుకొని కమ్మగా తినొచ్చని. ఇది-సంపన్నుడు భూషయ్య మనవడికి ప్రేమ నిద్దామనుకున్న లింగానికీ ప్రేమ ప్రేమించని పశువుల డాక్టర్ పశుపతికి వళ్ళుమండింది. పుప్పనాత్తనం కలిగింది. యాదయ్యకి ప్రేమపై ప్రేమ పోవాలని వాళ్ళిద్దరూ మాంచి ప్లాను వేశారు.

ఓ అర్ధరాత్రి ప్రేమ కోసం వచ్చిన యాదయ్యని లింగం హఠాత్తుగా దుప్పటితో కప్పేశాడు. పశుపతిని పిల్చేశాడు.

'వదలకు లింగం-వస్తున్నా ప్రేమా ప్రేమా అనడంమాని-రామా రామా అనిపించే ఇంజక్షన్స్....ఇచ్చేస్తా...." పశుపతివచ్చి సిరంజిని చూపాడు.

"నాన్నా....నాన్నా....ఏమిటి నాన్నా...." ప్రేమ తండ్రిని అడ్డబోయింది.

యాదయ్య విదిలించుకుపోతుండగా పశుపతి సిరంజిని కుర్చీలోపెట్టి లింగానికి సాయంవెళ్ళి యాదయ్యని పట్టుకు కుర్చీవద్దకు తెచ్చాడు.

"ప్రేమా....ప్రేమా....వీళ్లేదో.....చేస్తున్నారు........" యాదయ్య భోరుమన్నాడు.

"ఇలా తిప్పండి" అని యాదయ్యని త్రిప్పుతూ కుర్చీలో కూర్చున్నాడు డాక్టర్ పశుపతి. కుర్చీలోని సిరంజికున్న సూది అతడి పిర్రలో చల్లగా దిగింది. అమ్మయ్య అంటూ నిలబడ్డాడు.

పిర్రకు వ్రేలాడుతున్న సిరంజిని చూసి లింగం—కళ్ళు తేలేశాడు.

యాదయ్యా ప్రేమా ఒక్కసారి నవ్వారు.

"ఇదిగో ప్రేమా....నే వెళ్లొస్తా...." యాదయ్య వెళ్లాడు.

పశుపతికి జరిగిన పరాభవానికి ప్రేమ మరోసారి కిలకిలా నవ్వింది.

వాళ్ళిద్దరూ వెలవెల బోయారు.

ఈ నవ్వుల దృశ్యం- అనూరాధఆర్టు ప్రొడక్షన్స్ వారి చక్కని చిత్రం 'అనూరాధ' లోనిది. రమాప్రభ ప్రేమగా, రాజబాబు యాదయ్యగా, అల్లు రామలింగయ్య లింగంగా కె. వి. చలం పశుపతిగా ప్రేక్షకులు కిలకిలా నవ్వేలా నటిస్తున్నారు. అనుమానాలు అపనిందలు కారణంగా విడిపోయిన రెండు చక్కని కుటుంబాల నవరసభరిత గాథను మంచి సస్పెన్సు, చక్కని సెంటిమెంటుగల చిత్రంగా దర్శకులు శ్రీ పి. చంద్రశేఖరరెడ్డి సమర్థవంతంగా చిత్రీకరిస్తున్నారు.

త్వరలో విడుదల కానున్న యీ చిత్రంలో నటసార్వభౌమ ఎస్. వి. రంగారావు, అభినేత్రి జి. వరలక్ష్మి—పట్టుదలకు, పౌరుషాలకు ప్రాకులాడే తండ్రీ కూతుళ్ళుగా అత్యద్భుతంగా నటిస్తున్నారు.

యువ నిర్మాత శ్రీ ఎస్. వి. ప్రభాకరరెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి లక్ష్మీ ఫిలింస్ వారు పంపిణీదారులు.

తారాగణం: ఎస్. వి. రంగారావు కృష్ణ కృష్ణంరాజు ప్రభాకరరెడ్డి చంద్రమోహన్ అల్లు రామలింగయ్య రాజ్‌బాబు కె. వి. చలం త్యాగరాజు ఆనందమోహన్ విజయనిర్మల జి. వరలక్ష్మి రాజశ్రీ విజయలలిత జ్యోతిలక్ష్మి రమాప్రభ మొదలగువారు.

సాంకేతికవర్గం: సంగీతం: కె. వి. మహదేవన్ సహకార దర్శకులు: మన్నె రాధాకృష్ణ. దర్శకులు: పి. చంద్రశేఖరరెడ్డి బి. ఏ. విడుదల: లక్ష్మీ ఫిలింస్.

శ్రీ పద్మనాభం

"మిడతం భొట్లు"

రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ బేనర్ క్రింద శ్రీ పద్మనాభం సమర్పించు హాస్యరసభరితమైన చిత్రం "మిడతం భొట్లు" తెలుగు, కన్నడ భాషలలో వాయువేగ మనోవేగాలతో రూపొందుతోంది. సెప్టెంబరు 20 నుండి అక్టోబరు 10 వ తేదీవరకు జరిగిన షూటింగ్‌లలో నాలుగు పాటలకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరింపబడుతుంది. ఈ షెడ్యూలుతో 8 రీళ్ళ చిత్రం తయారవుతుంది. హాస్యనటరత్న శ్రీ పద్మనాభం జాతకరత్న మిడతంభొట్లు పాత్రను ప్రశంసనీయంగా నటిస్తోన్న యీ చిత్రంలో-కాంతారావు, బాలకృష్ణ, పెరుమాళ్ళు రావి కొండలరావు త్యాగరాజు రామచంద్రరావు శేషయ్య రాజ్‌కుమార్ గీతాంజలి రమాప్రభ ఛాయాదేవి ప్రమీలారాణి బాలసరస్వతి నిర్మల లక్ష్మీకాంతమ్మ మున్నగు ప్రముఖ తారలతోపాటూ నూతన నటుడు ధరణీకుమార్ నూతన నటి లత నటిస్తున్నారు.

కథ మాటలు ఎ. పి. చారి. సంగీతం ఎస్. పి. కోదండపాణి. స్క్రీన్ ప్లే దర్శకత్వం శ్రీ పద్మనాభం. నిర్మాత బి. పురుషోత్తం. లక్ష్మీ ఫిలింస్ వారు ఈ చిత్రానికి పంపిణీదారులు.

భానూ మూవీస్

"మా తృ ప్రే మ"

నూతన చలన చిత్రనిర్మాణ సంస్థ భానూ మూవీస్ బ్యానర్ తో శ్రీ పతకమూరి సుబ్బారాయుడు సమర్పిస్తున్న చిత్రం "మాతృప్రేమ" నిర్మాణ సన్నాహాలు శరవేగంతో సాగుతున్నవి.

యువ దర్శకులు టి. మాధవరావు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వీరు ప్రఖ్యాత దర్శకులు ఆదుర్తి సుబ్బారావు గారివద్ద చాలాకాలం తర్ఫీదు పొందారు. ప్రేక్షకుల విశేషాదరణను పొందిన "తాళిబొట్టు" చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే రచించడమేగాక తొలిసారిగా దర్శకత్వం వహించి ప్రతిభావంతులైన దర్శకులుగా ప్రజలనుంచి చిత్ర పరిశ్రమనుంచి ప్రశంసలు పొందారు.

ప్రముఖ నవలా రచయిత మద్దిపట్ల సూరి రచించిన యీ కథను ఎన్. జగన్నాథ్ చక్కని చిత్ర కథా రూపమిస్తున్నారు.

శ్రీయుతులు డి. వివేకానందరెడ్డి, రుద్రరాజు సీతారామ రాజుగార్లు నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీ పతకమూరి నాగభూషణం నిర్వాహకులు.

పేపర్‌వర్క్ మొదలగు చిత్ర నిర్మాణ సన్నాహాలను పూర్తి చేసుకొని డిసెంబరు 23 వ తేదీనుంచి షూటింగ్ ప్రారంభం కానున్నది.

పిల్లలపట్ల ప్రేమే తల్లికి ప్రాణమని అట్టిప్రేమకోసం ప్రాణంకోసం మాతృమూర్తి ఎంత త్యాగానికైనా సంసిద్ధురాలనే పరమ సత్యాన్ని నవరసభరితంగా వివరించే ఈ చిత్రంలో తారాగణం:

సావిత్రి శోభన్‌బాబు చంద్రకళ నాగభూషణం ప్రభాకర రెడ్డి రాజబాబు సంధ్యారాణి మొదలగువారు.

నిర్వహణ: పతకమూరి నాగభూషణం సమర్పణ: పతకమూరి సుబ్బారాయుడు. నిర్మాతలు: డి. వివేకానందరెడ్డి రుద్రరాజు సీతారామరాజు. దర్శకత్వం: టి. మాధవరావు.

విశ్వభారతి ప్రొడక్షన్స్ తొలి చిత్రం

పాటల రికార్డింగ్

నూతన చలన చిత్ర నిర్మాణ సంస్థ విశ్వభారతి ప్రొడక్షన్స్‌వారి తొలి సాంఘిక చిత్రం పాటల రికార్డింగ్ జెమిని స్టూడియోస్‌లో సెప్టెంబరు 16 న ప్రారంభమయింది.

అత్యుత్సాహంగా జరిగిన ఈ ప్రారంభోత్సవానికి ఫిలిం పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేశారు.

ముఖం పెద్ద అందమైన దనలేం. కాని ఆ క్రింది పెదవిలోనే వుంది పాక మంతా! ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడు దేనితో జనాన్ని కొట్టగలను అన్న సంగతి జ్యోతిలక్ష్మికి బాగా తెలుసు. యిక్కడ మార్కులు కింద పెదవికీ నున్నని భుజాలకీ మాత్రమే. అవి చాలు అడ్వాన్స్ సరదాకి! "రౌడీ రాణి"లో ఒక పోజు!

ప్రసిద్ధ రచయిత ఆరుద్ర రచించిన-

"మొదటి పెగ్గులో మజా
వేడి ముద్దులో నిషా"

పాటకు-సంగీత దర్శకులు టి. చలపతిరావు రంజయిన రాగాలు కూర్చగా ప్రఖ్యాత నేపథ్య గాయకులు ఘంటసాల మహామజాగా పాడారు.

హైద్రాబాదు సారధి స్టూడియోస్‌లో అక్టోబరు 10 వ తేదీ నుంచి ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది. *

ప్రేక్షకులకు

హృదయపూర్వక

శుభాభినందనలు

★

డి. రామానాయుడు

సురేష్ మూవీస్

మద్రాసు-17

Edited and Published by K. Kameswara Sarma at No. 13, Sivaji Street, Madras-17, and Printed by B.V. Narasimha Rao at Sri Krishna Chitra Printers 7, Nageswara Rao Road, Madras-17.

BLANK PAGE



ముచ్చటైన వినోదం. సరికొత్త కథ, అడుగడుగునా వింతలు, మధ్యమధ్యలో మనసు కేరింతలు కొట్టే రొమాన్స్, కమనీయమైన ఔట్ డోర్ దృశ్యాలు, మరిచినా మరపురాని సంగీతం – అంతకన్నా ఏం కావాలి? .....

అందంగా, ఆనందంగా ముస్తాబవుతున్నాడు



శ్రీ పద్మావతీ ఫిలిమ్స్

అందరికీ మొనగాడు

నిర్మాత - దర్శకుడు

యం. మల్లికార్జునరావు (116)

పూర్ణా రిలీజ్